


అఖిల

అఖిల భారత పత్రిక

నవంబరు 1998

ప్రత్యేక సంచిక

శ్రీకృష్ణుడు – శ్రీఅరవిందుల ప్రవచనములు

తొలిపలుకు

"సత్యసంసిద్ధికై ఇహలోకము నుండి పలాయనం చిత్తగించ నక్కర్లేదు. ఆత్మను కనుగొనుటకై జీవితాన్ని పరిత్యజించనక్కర్లేదు. దైవముతో సాంగత్యము నొందుటకై లౌకికజీవితాన్ని విసర్జించనూ అక్కర్లేదు, జపతపాలు, మంత్రతంత్రాలవంటి ప్రత్యేక ప్రక్రియలనను ష్ఠించనవసరమూ లేదు", అని చెప్పుటకే శ్రీఅరవిందులరుదెంచారని శ్రీమాత వాక్కు. దైవము సర్వత్రా, సమస్త సృష్టిజాలంలో నుండియు మనకు కనపడడు — ఎందుకంటే ఆయనను కనుక్కొండేందుకు మనం ప్రయత్నిస్తే గదా!

శ్రీమాతారవిందులు జీవితాన్ని సర్వతోముఖంగా వికసింప జేసే మార్గాన్ని సూచించారు. అయితే వారి ప్రవచనాలు యోగపరి భాషలో వుంటాయనుకోండి — ఎందుకంటే జీవితమంతా ప్రకృతి నడిపిస్తున్న మహాయోగమే గదా! "యోగము సమస్త మానవాళి లోను ప్రకాశించి, వారిని పరిణామ ప్రక్రియలో మహోన్నతస్థాయి అయిన దివ్యజీవనమునకు — ద్వితీయ సృష్టికి సమర్థవంతము చేయుటయే ప్రకృతి యొక్క పరమప్రయత్నము, భవితవ్యము", అని శ్రీఅరవిందులు నుడివిరి.

శ్రీఅరవిందుల సందేశాన్ని అందరికి అందజేసే బాధ్యతను శ్రీమాత శ్రీఅరవింద సొసైటీకి అప్పజెప్పారు. "ఆల్ ఇండియా మేగ జైన్" అనే మాసపత్రికను సొసైటీవారు ప్రచురించి సభ్యులందరికి అందజేస్తారు. ఈ పత్రిక సభ్యులకు, శ్రీమాతకి నడుమ ఒక అనిర్వ చనీయమైన వారధి అన్నమాట. ప్రతి నెలా ఈపత్రిక ద్వారా శ్రీమాత మీ ఇంటికి వేంజేస్తారు!

ఈ పత్రిక జనవరి, 1999 నుండీ తెలుగులో, "అఖిల: అఖిల భారత పత్రిక" గా వెలువడుతుందని తెలియజేయడానికి సొసైటీ సంతసిస్తున్నది. నెలనెలా ఇంగ్లీషు పత్రికలోని వ్యాసాలన్నీ, తెలుగులోనికి అనువాదము చెయ్యబడి, అదేమాసపు తెలుగు పత్రి కలో ప్రకటితమౌతాయి.

నమూనా ప్రతి (ఆలిండియా మేగజైన్ నవంబరు, 1998 అనువాదము — శ్రీకృష్ణ: శ్రీమాతారవిందుల ప్రవచనాలు) ఈ లేఖతో కూడా మీకు కాంప్లిమెంటరీగా పంపిస్తున్నాము.

మీరు ఇదివరకే సొసైటీ (పత్రికతోసహా) సభ్యుడుగా వుండి, ఇతర భాషలోగాని, ఇంగ్లీషులోగాని మీకు పత్రిక వస్తున్నట్లయితే, దానికి బదులు, తెలుగు పత్రిక కావాలంటే శ్రీఅరవింద సొసైటీ, మెంబర్‌షిప్ విభాగము, సొసైటీ హౌస్, పాండిచ్చేరి-605002 అడ్రసుకు, మీ అభీష్టాన్ని మీ మెంబర్‌షిప్ నెంబరుతోసహా, 1998 నవంబరు, 30వ తేదీలోగా తెలియజేయండి.

మీకు ఆంగ్ల పత్రికతోసహా తెలుగు పత్రికకూడా కావాలనుకుంటే రూ60-00 లు వార్షిక చందా చెల్లించి 1999, జనవరినుండి, డిశంబరువరకూ, శ్రీఅరవింద సొసైటీకి వ్రాసి తెప్పించుకోండి. "తెలుగు అదనపు కాపీకి" అని స్పష్టంగా మనియార్డరు కూపన్‌తో వ్రాయండి.

మీరు పత్రిక లేని సొసైటీ సభ్యులైతే రూ12-00లే చెల్లించియుంటే రూ 48-00లు సొసైటీకి పంపి, తెలుగు అఖిల భారత పత్రికను మీ సభ్యత్వ సాలుగడువు తీరేవరకు తెప్పించుకోవచ్చు.

మీరిదివరకు సొసైటీ సభ్యులు కానిచో, మెంబరుషిప్ ఫారమ్ కొరకువ్రాసి, సాలు చందా రూ 60-00లు చెల్లించి, తెలుగు అఖిల భారత పత్రిక కావాలని స్పష్టంగా సూచించండి.

జనవరి 1999లో వెలువడే మొట్టమొదటి ప్రత్యేక సంచిక తప్పిపోకుండా ఉండాలంటే నవంబరు30, 1998లోగా వ్రాయండి.

హార్దిక శుభాకాంక్షలతో,

బి. వెంకట్రామయ్య, IAS (Retd)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ అధ్యక్షులు

వి. మన్‌మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ ఉపాధ్యక్షులు.

అఖిల

అఖిల భారత పత్రిక

శ్రీకృష్ణునిపై ప్రత్యేక సంచిక

(శ్రీఅరవిందుల రచనలనుండి క్రోడీకరణ)

శ్రీకృష్ణుడు

మాయావాది వ్యక్తిత్వానికి ఆవల అనిర్వచనీయమైన అస్థిత్వాన్ని మాత్రమే చూస్తాడు. కాని నేను అతనిని అనుసరించి వెళ్ళగా, దానికావల నాగోపాలకృష్ణుణ్ణే అనిర్వచనీయమైన వ్యక్తిత్వంలో దర్శించాను.

*

గీతాచార్యుడైన శ్రీకృష్ణుడు సర్వోత్కృష్ట దైవము, పరమాత్మ, పరబ్రహ్మము, పురుషోత్తముడు, జగతికి దైవం (cosmic deity) విశ్వాధిపతి, సర్వము తానై సర్వప్రాణుల హృదయాంత రంగములందు నడయాడు వాసుదేవుడు.

బృందావన విహారియైన శ్రీకృష్ణుడు బృందావనంలోను, ద్వారకలోను, కురుక్షేత్రంలోను అవతరించిన దైవం..

*

పిల్లనగ్రోవిధారి యైన బాలుడు శ్రీకృష్ణుడు. దివ్యానంద లోకం నుండి జగల్లీలకై దిగి వచ్చిన దైవం. మానవ జీవితపు నిమ్న ప్రకృతిని పరివర్తింప జేయుటకు, తన దివ్యానందమును అందులోకి తీసుకొని వచ్చి దాని స్థానంలో స్థాపించుటకే ఆయన వేణునాదపు పిలుపు.

*

శ్రీకృష్ణుడు ఆనందానికి, ప్రేమకు, భక్తికి అధినాధుడు. ఆయన జ్ఞాన, కర్మ మార్గముల సంలీనాన్ని అభివ్యక్త పరచి తద్వారా ఈ విశ్వ పరిణామాన్ని భక్తి, ఆనందం, ప్రేమలతో దైవ సంయోగానికై నడిపించే అవతార మూర్తి.

*

శ్రీకృష్ణుడు నిత్యానందమూర్తి. ఆయన కారణంగా, ఆయన క్రీడ, ఆనందం, మాధుర్యాలవలన సృష్టి సర్వంసాధ్యమగుచున్నది.

*

శ్రీ కృష్ణుడు సనాతనుడు, అనంతుడు, లీలామయుడు, స్వయంభువు, నిజాభివ్యక్తుడు, స్వయంప్రవక్త.

*

సెమిటిక్ జాతుల వారు (హిబ్రు, ఆర్మేనియన్, ఫోనీషియన్, అరబ్, ఆస్ట్రేలియా తెగలకు చెందిన వారు) భగవంతుని ఒక కఠినుడైన, గౌరవ ప్రదుడైన ప్రభువు మరియు పవిత్ర న్యాయ నిర్ణేత, వినోదమెరుగని వాడు అను భావనతో ప్రజలను నొప్పించారు. అయితే మనకు తెలిసిన కృష్ణుడు వేరు. ఆయన బాలకృష్ణుడిగా అల్లరితోను, ఆనంద దరహాసంతోను వెలసిన బాలుడుగా ఆటలపై అమిత ప్రీతితో నుండినట్లు మనకు తెలుసు.

∴

చరిత్రలో నాలుగు ప్రముఖ సంఘటనలున్నాయి. అవి ట్రాయ్ నగర ముట్టడి; క్రైస్తు జీవితం, ఆయనను శిలువ వేయడం; శ్రీకృష్ణుని బృందావన నివాసము; కురుక్షేత్ర సమర భూమిలో శ్రీకృష్ణార్జున సంవాదం. ట్రాయ్ ముట్టడి Hellas నగరాన్ని సృష్టించింది. క్రైస్తు తన శిలువ ద్వారా ఐరోపాను మానవత్వమయం చేశాడు. బృందావన నివాసము భక్తితో కూడిన మతాన్ని సృష్టించింది (అంతకు మునుపు ధ్యానం, పూజలు మాత్రమే ఉండేవి). కురుక్షేత్రంలోని గీతాబోధ మానవాళికి స్వేచ్ఛను ప్రసాదిస్తూ ఉంది. ఇంకనూ ప్రసాదించ గలదు. కాని ఈ నాలుగు సంఘటనలలో ఏవియును జరుగ లేదని (వాస్తవం కాదని) చెప్తున్నారు!



శ్రీకృష్ణుడు — రాధ

రాధాసమేతమైన కృష్ణుడు దివ్యప్రేమకు చిహ్నం. వేణువు దివ్య ప్రేమ యొక్క పిలుపు.

*

రాధ, దైవంపట్ల నుండు ప్రగాఢమైన కేవలప్రేమకు మూర్త రూపము. ఉన్నతోన్నత ఆధ్యాత్మికత నుండి భౌతికమువరకు గల సత్తయొక్క అన్నిభాగాలలో సర్వము సంపూర్ణమై తిరుగులేని ఆత్మ నివేదనను మరియు పూర్తిసత్త యొక్క సర్వపవిత్రతను తెచ్చుచు పరమానందమును శరీరములోనికి మరియు అధికాధిక పదార్థ నైజ ములోనికి ఆహ్వానించు ప్రేమ.

*

రాధాకృష్ణుల ప్రతిరూపానికి కామభావనకు ఎట్టి సంబం ధమూ లేదు. దీనికి నిజమగు చిహ్నము స్త్రీపురుషుల పరస్పరాకర్షణ కాక, ఆత్మ, చైత్యసత్త, దైవాహ్వానమును వినుట మరియు పరమానం దమును తెచ్చు సంపూర్ణప్రేమ. శరణాగతిలో వికసించుట. రాధా కృష్ణులు తమ దివ్యసంయోగంచే మానవచైతన్యము లోనికి తెచ్చు నది అదియే.


*

స్వాభావిక వైవిధ్యపు ఆవశ్యకతవలన వైష్ణవుల కవిత్వము వివిధ రాష్ట్రాలలో చాలా విభిన్న కళాత్మక రూపాలను పొందుతుంది. మొదట పురాణములచే కల్పించబడిన ఆత్మచిహ్నమున్నది. ఇది బెంగా లులో తన అత్యధిక పూర్ణకళాత్మక రూపాన్ని పొంది అక్కడ బహు కాలంగా కొనసాగుతున్న సంప్రదాయమగుచున్నది. ఆత్మవాంఛ రాధాకృష్ణుల ఆలాపన ప్రేమభావభ్రమణంలో సంకేతరూపంగా మార్చబడి యున్నది. మానవునిలోని ప్రాకృతికఆత్మ ప్రేమద్వారా పరమాత్మను అన్వేషించుట, ఆయన సౌందర్యముచే ఆకర్షితమై, స్వాధీనమై, ఆయన ఇంద్రజాలపు వేణువుచే వివశయై ఈ ఒక్క జయో

పేత వాంఛకై మానవ బాధ్యతలను, కర్తవ్యాలను త్యజించి, సంయోగ పరమానందపు ప్రథమ వాంఛ ద్వారా దానిఅవస్థల అవరోహణలో వియోగబాధలు, అనంతవాంఛ, పునఃసంయోగం, భగవంతునికై మానవ ఆత్మ యొక్క ప్రేమలీల వీటితో కూడినదై యున్నది. ఈ తీర్చిదిద్దబడినవాటితో భావకావ్యరూపం మొదటి ఇద్దరు కవులు విద్యాపతి, చండీదాసు. పదాల, పాదాల ప్రాభవశిల్పియైన విద్యాపతి, మరే భాషలోను లేని మధురమైన, అత్యంత తీక్షణమైన దివ్యప్రేమ గీతాల కర్తయైన దైవప్రేరిత గాయకుడు చండీదాసు — వీరిమేధస్సు నుండి పరిపూర్ణోద్భవమునకై అప్పటికప్పుడే ఉప్పొంగునది. మానవ వాంఛ యొక్క అత్యధిక బాహ్యరూపాన ఈ సంకేతం ఇక్కడ ఎంతో స్థిరంగా పోషింపబడి యుండుటచే, అది ఇప్పుడు చాలామందిచే అన్యంగా భావింపబడుటలేదు. అయితే చైతన్యుని మతానువర్తులగు భక్తికవులచే ఇది ఆరూపాలతోనే వ్యతిరేకభావ పూరితం గావింపబడి నది. ఆచిహ్నానికి వెనుకనున్న ఆధ్యాత్మికానుభవం సర్వం ఆదైవప్రే రిత ప్రవక్తలో మూర్తీభవించినది. మరియు దివ్యప్రేమ దాని ఆధ్యాత్మి కతత్త్వ పరవశత్వపు మంత్రోచ్ఛారణ ఆయన బోధలలో ప్రస్ఫుటరూ పాన నిబద్ధింపబడినది. రాజపుత్రరాణియగు మీరాబాయియొక్క సంపూర్ణ కీర్తనలలో వేరొకవిధానం సృష్టింపబడినది. వాటిలో కృష్ణ సంకేతరూపాలు ప్రేమగీతంగా, గాయకునిఆత్మ దివ్యప్రేమికుని అన్వేషించునట్లు ఎక్కువసూటిగా మార్చబడినది. వంగదేశ కవిత్వం లో అధికంగా కనబడే శైలి కవికి వ్యక్తిగతం కాని సంకేతరూపం. కాని ఇక్కడ ఒకవ్యక్తిగత వివరణ భావోద్రేకతకు విచిత్రమగు తీవ్ర తను ఇచ్చుచున్నది. దక్షిణ దేశపు ఒక కవయిత్రి తనరూపాన్ని కృష్ణుని సతీమణిగా భావించి ఇంకను ఎక్కువ సూటియైన పర్యవ సానాన్ని దీనికి కల్పించినది. ఈ రకపు వైష్ణవమతము, కవిత్వం యొక్క విచిత్రశక్తి మానవ భావోద్రేకములనన్నిటినీ భగవంతునివైపు మరల్చుటలో నున్నవి. భక్తిరసమే వీటన్నిటిలో అతితీవ్రమైనదిగా, అధిక ఆకర్షణీయమైనదిగా ప్రత్యేకంగా భాసించుచున్నది.

శ్రీకృష్ణుడు — గోపికలు

"శ్రీకృష్ణుని పిల్లనగ్రోవి పిలుపునకు గోపికలుమాత్రమే ఎందుకు ప్రతిస్పందించి చేరువయ్యారు?" అన్న ప్రశ్న మానసికమైనదే గాని, భక్తుల హృదయాలనుండి వచ్చినది మాత్రము కాదు. శ్రీకృష్ణుని పిల్లనగ్రోవి పిలుపునకు గోపికలే వెంటనే పరుగులు తీసారు. కానీ, బ్రాహ్మణ స్త్రీలు ఆవిధంగా స్పందించలేదు. వారిని శ్రీకృష్ణునివేణువు ఆకర్షించనూ లేదు. దీనికి కారణాలు రెండు కావచ్చు. కేవలం శ్రీకృష్ణుని భావనా మాత్రంచేత, ఏ కారణం లేకుండా సంభవించేది. అంటే, పరమ దైవికమగు ఇచ్ఛ లీలా చాపల్యము కారణమని భావించడం, ఈ కారణంగా హృదయాలు ఆకర్షింపబడడం, అది కూడా, వారివారి, మనోప్రవృత్తిలోగల "అధికారి" భేదమును బట్టి, భగవానునిపిలుపు వినబడుతుంది. మూడవది దేశకాలపరిస్థితుల ప్రభావం, అంటే పరమాత్మతత్త్వము, తానుగా లీలామాత్రంగా భూమిమీదకు, అవతరించుటకుగాను కొన్ని భూమికల నెన్నుకొనుటగా తలంపవచ్చును. అట్లైనచో, భగవత్కృపకు, పరిస్థితుల ప్రాతికూల్యమెలా ఏర్పడగలదు? పరమాత్మ తన నిర్ణయం ప్రకారం అవతరించదలచినపుడేదిగాని అడ్డుకాజాలదు గదా? యని యొకానొకరి ప్రశ్న. క్రైస్తవులు, మహ్మదీయులు కూడ శ్రీకృష్ణుని దయాగుణమును గూర్చి ఊహించేదేమనగా, శ్రీకృష్ణుని దర్శనముతోను, పిల్లనగ్రోవి శబ్దముతోనూ, పులులు, ప్రేతములు కూడ శ్రీకృష్ణునియందు ప్రేమపూరితములగును. కానీ, అదికూడ, కొందరికి మాత్రమే ఆయన పిలుపు వినబడును. దర్శనము గలుగును, అందరికీగాదు, కొందరు శ్రీకృష్ణుని దయకు పాత్రులు గాలేక పోతున్నారంటే, దానికి రెండుకారణాలుండవచ్చును. ఒకటి శ్రీకృష్ణుని దయ ఏప్రత్యేక కారణములేకనే ప్రసారమగును. లేదా కారణరహితముగా దయాప్రసారము కలుగదు. దీనికి కారణము అపారమగు దయాసముద్రుడగు శ్రీకృష్ణుని దయకు పాత్రులగు



టయు, కాకుండుటయు ఆయన అధీనములోనేయున్నది. లేదా ఆయన పిలుపునకు వెంటనే పులకించి స్పందించు స్వభావముగల హృదయ ములకు చేరువగును. దానికి కూడ, కాలము పరిపక్వముగల్గినపుడే దయాప్రసారమగును. దీనికి కూడా, బాహిరమగు ఆకారము, సామ ర్థ్యము, ముఖ్యములుగావు. మనకు తెలియరాని, శ్రీకృష్ణునకు మాత్రమే తెలిసిన, అంతరంగములోని, ఏ పొరల స్పందనల నాధార ముగా మాత్రమే, ఆయన దయాపాత్రులగుటకు ఆవశ్యకమగు గుణము. శ్రీకృష్ణుని పిల్లనగ్రోవి మ్రోగకముందే, పూర్వము సిద్ధపరు పబడిన ఆయన దయకై ఎదురు చూచుచుండిన భూమికలున్నట్టి, ముందే వాని పొరలు కరిగించబడి భగవద్దయకు పాత్రములుగా చేయబడినట్లు తెలియుచున్నది. అనేక జన్మ పరంపరల సంస్కార ఫలితముగా "కృష్ణుని దయ" వారికందుబాటులోనికి వచ్చినది, పిల్లనగ్రోవి పిలుపులు విన్నవెంటనే, గోపికలు పులకించి, ప్రతిస్పం దించి అరణ్యమువైపునకు పరుగులు తీసిరి. కానీ అందరికీ ఆస్పం దన రాలేదు — పిల్లనగ్రోవి గానము వారికి కేవలము, గ్రామ్యమగు గోవులుగాచే పిల్లవాని పాటగా కాక, గోపాలుని ప్రియమైన హృద యపూర్వకమైన పిలుపుగా వారు భావించిరి. ఈపిలుపు సంస్కార ప్రియులైన, నాగరికులకు, వ్రతనియమపూర్వకజీవనులకు శాస్త్రీయ మగు సంగీతముకాదు కావున వారినాకర్షించ లేదు, వేణునాదంలోని హృదయస్పందన, నాగరికుల మనసుకందలేదు. అందులోని దివ్య త్వములు వారిశ్రవణము లాలకించలేక పోయినవి. అంటే, దీనికి కారణము, శ్రీకృష్ణుని దయకు వారు పాత్రులగుఅధికారము లేనివార గుటయే, అధికారభేదమే దీనికి కారణము. కానీ, శ్రీకృష్ణుని వేణునా దము వినుటకు తగిన అధికారులు కాగా, కొందరు క్రీస్తుపిలుపు వినుటకధికారులు, మరికొందరు శివుని నృత్యమును దర్శించుట కర్హులు గావచ్చును. ప్రకృతిసహజముగా ఎవరు దేనికధికారులో, ఆదైవత్వము పిలుపునకధికారులుగా నుందురు. ఈ అధికారమను నది, మానసికమగు కఠినమైన సూత్రములపై ఆధారపడి లేదు. ఇది,

చాలా సూక్ష్మము, ఆత్మగతము, అతి రహస్యమునై పిలుచువానికి, పిలుపునందుకొను వారికి మాత్రమే అవగతమైనదిగా నుండును.

ఇచ్చట శ్రీకృష్ణుని, గోపికల కథలలోని, నారదుడు, అందరు గోపికలఇండ్లలోను, శ్రీకృష్ణుని వేరువేరు శరీరములతో, ఆయాగోపికల కనుగుణంగా వుండుటను చూచి, ఆశ్చర్యపడుట మనం గుర్తుకు తెచ్చుకోవలసివుంది. ఒకే శ్రీకృష్ణుడు, వేర్వేరు రూపాలతో గోపికలందరి ఇళ్ళలో నారదునికి కన్పించుటను మనము భక్తిపూర్వకముగా అర్థముతో చూచినచో ఇది శ్రీకృష్ణుని పరమాద్భుతమగు లీలాప్రపంచముగా తెలిసికొందుము.

శ్రీకృష్ణుడే సర్వముగా నుండి, ప్రతి యొకరిలోనూ పరమ పురుషుడు, వేరువేరుగా కన్పించి, అదేసమయంలో, పురుషోత్త ముడుగా పరాప్రకృతియైన రాధతోకలిసి యుండుట, ప్రకృతిలో, లీలా నాటకముగా సృష్టించి, తర్వాత సర్వమును తనలోనికి లయము చేసుకొనునట్లుగా, భగవదిచ్ఛానుసారము జరుగుచున్నట్లు మనకు దోచును.

ఒక విధముగా చూచిన, ఆయన వారితో వేరువేరుగా నున్ననూ, వారికంటే వేరై, వారందరూ, ఆయనలోనే ఎల్లప్పుడూ ఉన్నవారై, శ్రీకృష్ణుని సంకల్పముననుసరించి వినోదార్థము బహిర్గతమగు వారై, శ్రీకృష్ణునియందే రమించుచున్నారు.

ఈ అభిప్రాయములపై విభేదించుటవలన ఏ విధమైన ప్రయోజనం లేదు. భగవత్స్వరూపమును దర్శించేంతవరకూ వేచి యుండుము — నీ స్వరూప జ్ఞానాన్ని పొందుము. అప్పుడు ఏ వాదనా అనవసరము.

మనము వైకుంఠమూ, లేదా గోలోకములను, విష్ణువు యొక్క, లేదా శ్రీకృష్ణునిస్థావరములుగా భావించినచో, మనము సహజముగా అధిమానసతలములలో (Overmental planes) ఆ స్థావరముకై వెదుకవలసినదే. అధిమానసతలము దేవలోకాలలో అత్యుత్తమ స్థానము. కానీ, వైకుంఠము, గోలోకము మానవాతీత

మైన స్థాయిలను (లోకముల) గురించి మానవుడు భావించుకొన్న విశేష భూమికలు. గోలోకమనునది ప్రేమ, సౌందర్యం, ఆనందము లకు స్థానమగు ప్రపంచముగా భావించబడుచున్నది. (గోవు ఆధ్యా త్మికకాంతికి చిహ్నముగా చెప్పబడినది.) గోలోకము సంపూర్ణమగు ఆధ్యాత్మిక ప్రకాశముతో నిండియున్నది. అందులోని ఆత్మలు ఈ ఆధ్యాత్మిక ప్రకాశమును గల్గినవారు. ఆధ్యాత్మిక ప్రకాశమును తమ అధీనములో ఉంచుకొన్నవారే గోపికలు, గోపాలురు. ఈ విధమైన అభివ్యక్తీకరణకు ప్రత్యేకించి ఒకలోకాన్ని చూపనవసరం లేదు. వాస్తవానికి, చైతన్యానికి సంబంధించిన ఏ లోకమునందైనను ఈ గుణములుండవచ్చును లేదా ప్రసారము కావచ్చును — మానసిక, ప్రాణిక, భౌతిక, సూక్ష్మ భౌతికతలములలో ప్రతిబింబించవచ్చును.

బృందావనగాథ వేరొక విషయము. ఇది మహాభారత ప్రధానకథలో ఒక అంశం గాదు. ఇది పురాణంనుంచి గ్రహించినది గాదు. అది పూర్తిగా సాంకేతికరూపంగా భావింపబడినదని చెప్ప వచ్చును. ఆ వివరణను నేను ఒకప్పుడు ఒప్పుకొన్ననూ, ఆ తర్వాత దానిని వదిలివేసితిని. అట్టి అభిప్రాయాన్ని దేన్నిగాని తిరస్కరిం చునది పురాణములలో లేదు. ఇవి నిజంగా జరిగిన సంఘటనలకూ, సన్నివేశములకు సంబంధించిన విషయములేనని నాకనిపించు చున్నది. గోపికలు నిజమైనపాత్రలే గానీ, సంకేతాలు గాదు. వారికది గుప్తసత్యం. గుప్తము, సంకేతం ఒకటిగాదు. సంకేతమనునది యొక ప్రాముఖ్యత గన్న మానసికకల్పన లేదా ఒక వినోద సృష్టి. కానీ, ఈ గుప్తత (occultism) మనోదృశ్యమునకు అందరాని సత్యం. అది తెలియనిలోకాల్లో ఉన్న సత్యం. దాని ప్రభావం భౌతికజీవితంపై నుండుటయేగాక అది నిజంగా జరిగిన జీవితం కూడ గావచ్చు. గోపికలతో లీల గోకులంలో జరిగిన దివ్యగాథగా బృందావనంలో అవతరించి దానిఅంతరార్థము ఆత్మలలోనున్నట్లు గోచరమగును. ఈ లీలలు పురాణరచయితలు బృందావనములో నిజముగా జరిగిన ట్లుగాను, భూమిపై శ్రీకృష్ణావతారపు జీవితంలో భాగంగా వర్ణిం

చటం జరిగింది. దీనిని హైందవధర్మం అంగీకరించింది. కొందరు శ్రీకృష్ణుడు నిజంగా జీవించలేదని, ఆయన ఒక కల్పన అని అందురు. భూమిపైన బృందావనమే లేకుండినచో భాగవతము వ్రాయబడి ఉండెడిదికాదని వారి భావము.

గోపికలు మామూలుమనుషులు గారు. దివ్యప్రేమారాధనా భావమునకు ప్రతీకలైన మూర్తులు, వారు ప్రేమపారవశ్యము, అవధులులేని ఆత్మ సమర్పణా గుణముల ప్రతిరూపాలుగా గోచరిస్తారు. ఎవ్వరైనా (చదువులో, ప్రతిభావ్యక్తీకరణలో, పాండిత్యంలో, పవిత్రతలో) ఎంతటి నమ్రతాభావం కల్గినవార్సైనను, గోపికలవంటి భావ పరంపర గల్గినవారు సులభంగా శ్రీకృష్ణుని వెంటబడి, అతనిని సాధికారంగా పొందగలరు. గోపికాభావము ప్రేమ, భక్తికి ప్రతీకలుగా నేను తలంచుచున్నాను. గమనార్హమైన అంశములు ఎన్నోవున్ననూ వాటిలో ఇది ఒకటిమాత్రమే.

∴

శ్రీకృష్ణ

స్వర్గపుటంచుల నధిగమించి కృష్ణ చరణారవింద స్పర్శకై
ఆబగా అఱ్ఱులు చాస్తున్న వసుంధర భావతీవ్రానుభూతిని
అన్వయించుకొన్న నేను, మనోజ్ఞ మధుర గంభీర విశ్వంలో
విలీనమైన ఆత్మమనోరథాన్ని ఎట్టకేలకు అవగతం చేసుకొన్నాను.

నా కనుదోయిలో మనోజ్ఞమయిన ఆ అనంత వీక్షణా సౌందర్యం
ప్రతిఫలించింది,
ఆ విశ్వప్రేమికుని మురళీగానమాధుర్యం నావీనులలో
ప్రతిధ్వనించింది,
నిశ్శబ్దంగా నాహృదయంలో నిరంతరంగా నిలిచిన అనంతానందపు
మనోజ్ఞవైచిత్రి వైవిధ్యములూ ఆర్ద్రతానుకంపనలూ వెల్లివిరిసినవి.

ఈవిశ్వమంతా తనవిభుడు తననుచేరి ఆలింగన చేసుకోవాలని
ఆకాంక్షిస్తూ సమ్మోహనంగా నిలకడతో నిలిచిన ఓ మజిలీ,
ఆ వేణునాదం చెవులకు చేరువయ్యే కొలదీ
జీవితం వింతఅనుభూతులతో జలదరిస్తున్నది.

ఈ ఒకేఒకక్షణం కోసం ఎన్నెన్నో యుగాలుగా వేచియున్న విశ్వం;
చిట్ట చివరి కిపుడు సఫలీకృత మనోరథయై నాలో కదలాడుతున్నది.

∴

శ్రీకృష్ణ

అమేయ తేజోవారాశీ! ఓ విశ్వవ్యాప్త అనంతచైతన్యమా!
దాగుడు మూతలాడుతూ, ఇతరుల కంటబడకుండా
నీకౌగిళ్ళలో దాచుకొన్న — వికసిత వదనంతో అలరారే
ఆ అవ్యయ దేహధారు లెవరు? ... ? ...
అనంత విశ్వవ్యాపిత దివ్యచైతన్యావిష్కృత వికాసమా!
విశ్వము కాలము నిస్సారంగా పడిఉన్నవి —
"మేము నిర్వ్యాపకులం — అక్కడ మరెవ్వరూలేరు"
"నేను, నేను మాత్రమేనని" పెనుగులాడుకొంటూ,
లోకులు లోకము వ్యర్థ ప్రయత్నాలలో తలమునుకలవుతున్నారు.
ఒక్కడున్నాడు — జీవాత్మకు పరమాత్మ;
సువిశాల విశ్వానికాత్మ; కాలానికి ఊటచెలమ;
హృదయాలకు హృదయం, మనస్సులకు మనస్సు —
అతడొక్కడే మహత్తరంగా ఉపవిష్టుడై ఉంటాడు.
ఆహో! శూన్యరహితంగా, పరిపూర్ణంగా తనలో తాను లీనమై
మహోజ్జ్వలంగా నిశ్శబ్ద గంభీరాంతరంగుడై
ఆప్యాయంగా హృదయానికి హత్తుకొనే అతని కరకమలాలలో
మనోజ్ఞంగా ఒదిగిపోయిన వేణువును అతని అధరాలు
ముద్దెట్టుకొన్నాయి;
ఆ అధరారుణిమ మధురతకు సామగాన ఝురులు జాలువారాయి.
సకలాంతః కరణ మతడు; సకలచైతన్యమతడు;
విశ్వమంతయు అతనిదే; విశ్వమే అతడు!

ఆ ప్రేమమయుని వింతపోకడల ఆరాధనలో
ఎందరో తమను తాము ఆత్మీయంగా అర్పించుకొన్నారు,
ఆ పారవశ్యతానుభూతులను సొంతం చేసుకొన్నారు.
ఏకంలో ద్వంద్వం — అపార దివ్యజ్ఞాన పరిపూర్ణమైన
వ్యత్యాసమును సువిదితం గావించుకొన్న ద్వంద్వం
అనురక్తికి రెండు, ముక్తికొకటి — అనూహ్యమైన అతని విచిత్ర లీల
ఇది —
బ్రహ్మచర్యం చెరగని రాసలీల! — అమలిన శృంగార రసహేళ!!
ప్రేమపారవశ్యతలో పెల్లుబికిన శాశ్వతానందప్రహేళిక
విశ్వాంత రంగంలో మురళి నింపిన ఆధ్యాత్మిక ప్రణాళిక!!

∴

శ్రీకృష్ణారాధన

నిజానికి శ్రీకృష్ణ భక్తుడు శ్రీకృష్ణుని ఆరాధించటానికి కారణం ఆయనఆరాధ్యనీయతవినా మరే ఇతర కారణమూ లేదు. అది అతని భావన, అకుంఠిత విశ్వాసము. అతనికి, అతనిని ఆరాధించ టానికి ఆనల్లనయ్యలోని ఏ అంశం దోహదపడిందని విశ్లేషించుకో వటంలో తలమునకలయ్యేంత తీరుబడిలేదు. యదార్థానికి, తాను పరమాత్మను ప్రేమిస్తున్నాడు. ఆ పరమప్రేమమయుని ఆరాధిస్తు న్నాడు అన్న సత్యమొక్కటే చాలునతనికి. అంతకుమించి తన మానసికోద్వేగంపై విశ్లేషించుకోవలసిన అగత్యం లేదతనికి. కృష్ణుని ఆరాధ్యనీయతలోనే అతనికి ఆపరమాత్మ అనుగ్రహం మిళితమై భాసిస్తున్నది, ముగ్ధమోహనగాంభీర్యఫణితిన మ్రోగే మురళిపిలు పులో సమ్మోహనంగా తాదాత్మ్యమై, భక్త హృదయమందారమై. ఆమురళీగానమధురత, అందుదాగిన ఆర్ద్రత చాలునతనికి — తన హృదయం పరవశించటానికి. అంతకుమించినది మరేమైనా ఉంటే, అది, అందరూకూడా ఆ మురళినివిని పరవశించటానికి, ఆప్రేమ స్వరూపుని సుందరవదనారవిందాన్ని వీక్షించటానికి, ఆ సౌందర్య సుకుమారతను అనుభవించటానికి, ఆఅనుభూతి నేపథ్యంలో అపరానందపారవశ్యులై, ఆ దివ్యప్రేమ స్రవంతులలో తాదాత్మ్యం చెందటానికి చెందేపరితాపమే; చిందే హృతయాంతర్గతవేదనే.

*

శ్రీకృష్ణ సాక్షాత్కారానికి సంబంధించినంతవరకు చిక్కుతే నిచక్కనైన త్రోవనేల చేపట్టరు? ప్రగాఢవిశ్వాసమే మెలికలు లేని మేలిత్రోవ. ఆరాధనాపూర్ణమైన ప్రార్థనలను ఆలకిస్తాడని, ఆ ఆలాప నల అంతరంగాన్ని అందుకొంటాడని నీవు నిండుమనసుతో నమ్ము. ఆ విశ్వాసవీచికలలో అతనికి ఎప్పుడు భక్తుల మొరలకు స్పందించాలోనన్న విజ్ఞత మెండని విశ్వసించి, ఆర్తిని తీర్చటంలో జరుగుతున్న ఆలస్యానికి వగచక, ప్రశాంతచిత్తంతో నిరీక్షణా

సమయంలో నిలకడగా ఆయన నీదరిజేరపయనించేమార్గంలో ఉన్న అడ్డంకులను తొలగించి, అతనిరాకను సుగమం చెయ్యటంలో నిమగ్నం కమ్ము. అందువలన నీమొరనాలకించి, ఆర్తిని బాపటానికి నిశ్చయించుకొని తగుసమయంలో నిన్ను జేర బయలుదేరినవేళ మార్గమధ్యంలో ఆయనకు ముళ్ళ పొదలను, రాళ్ళ గుట్టలను దాటవలసిన క్లేశం తప్పుతుంది. ఇది నేను చెప్పే ఆప్తవాక్యం — ముందు నేను తెలిసికొని తెలియజేస్తున్న సత్యం. మీరెన్ని చెపుతున్నప్పటికీ — సలహా ఇస్తున్న నాకు — మానవుని తాపత్రాయాలను గూర్చి, వాటినెదుర్కోటంలో అతనికెదురయ్యే తంటాళ్ళను గూర్చిన పూర్తి అవగాహన ఉన్నది. అంతేకాదు, ఆ ప్రతిబంధకాలను, పెనుగులాటలను అధిగమించటానికి కావలసిన నివారణోపాయాలు కూడ నాకు సువిదితమే. అందుకే, ఆ తాపత్రాయాలను జంజాటములను సాధ్యమైనంతవరకు తగ్గించుకొనటానికి, వాటి దుష్ప్రభావముల నుండి వీలైనంత ఎక్కువగా తప్పించుకోటానికి దోహదపడే, చైత్యమలుపు, (Psychic turn) నిలకడ భావం, మఱియు సమగ్రము, సరళమునైన అర్పణాభావ పరిపూర్ణవిశ్వాసములను గూర్చి నేను తరచుగా నొక్కివక్కాణిస్తుంటాను.

*

ఆధ్యాత్మిక జీవితానికి — శ్రీ కృష్ణునితో సంపర్కం; కృష్ణచైతన్యం వైపు మానసిక వికాసం; సామీప్యం; ఆధ్యాత్మిక సంబంధం; ఆత్మతో సమైక్యం; బ్రహ్మతో సమైక్యం చెందేంత వరకూ, ఆ దిశలో తరగని విడివడని ఆకాంక్షాభిలాషలు; దినదిన ప్రవర్ధమాన మయ్యే భక్తి; ఆ అన్వేషణలో — ఆ నిరీక్షణా సమయంలో ఆవిష్కరింపబడే జ్ఞానజ్యోతుల ప్రకాశవికాసం — అదెంతదైనా సరే — ప్రముఖమైన అంశాలు. ఎవరైతే పైఅంశాలనన్నింటినీ సంతరించు కొని, దేవుని ఉనికిలో తన ఉనికినిజొనుపుకొని, అతనిని జోకొట్టుచు తాజోగియై ఆత్మయోగమునకై అతని మాటలను విని, సఖునిగా, ప్రియునిగా గురువుగా, మార్గదర్శకునిగా అతని

కృపతో ఆడి లేదా అంతకంటే మిన్నగా ఆ అనుభూతుల మహై క్యంలో పూర్తిగా పరివర్తన చెందిన చైతన్యంతో, లేదా తన అంత రంగంలోని ఆత్మసాక్షాత్కారం పొంది, అలరారేవానికి ఆతరహా ప్రశ్నలన్నీ బాహ్యామైన, మరియు గంభీరముకాని ప్రయోజనాలు కలిగించేవేకాని, పట్టించుకొనవలసినంత తీవ్రమైనవి కావు. అదే విధంగా, ఎవడైతే అంతర్ముఖుడై తనలోని బృందావనాన్ని వీక్షించి అందలి గోపికల రాసలీలా విలాసాల నవలోకించి, ఆ అనుభూతు లలో అంతర్లీనమై, ఆ అమలిన శృంగారకాంతులలో ఆ అమృత జ్యోత్స్నల వెల్లువలో అపారానందానుభూతులను చవిచూస్తాడో, పరిపూర్ణంగా తనను తానర్పించుకొని తన్మయుడవుతాడో, అతనికి, మరేవిషయాలూ అసలు పట్టనేపట్టవు. అంతేకాదు, అంతటి తీక్షణా నుభూతి పరవశతనందని వాడైనప్పటికీ, కేవలం తనవీనులను ఆమోహన స్వరూపిని మురళీనాదం వైపుకు మరల్చినా చాలు, అతని ధ్యాస కూడా మరే ఇతరములవైపునకు మరలదు.

*

నీవు పట్టుదలతో దైవాన్ని నమ్మి సాగితే, నీవు అభిలషించే శాశ్వతభక్తిని, అనంతప్రేమను, అంతే కాదు నీవు కాంక్షించే ఆత్మ సాక్షాత్కారాన్ని సహితము నీవు సాధించకపోవటమనే ప్రశ్నే ఉదయించదు. అయితే నీవు అనన్యభక్తిని కడువిశ్వాసనీయంగా పాదుకొల్పుకొని, ఆకృష్ణుని పాదసంసేవాస్మరణాసక్తితో, ఆయన సర్వసన్నద్ధుడై అనువైనసమయంలో నిన్ననుగ్రహించటానికి నీ చెంతజేరేవరకు వేచియుండగలసంయమనాన్ని అలవరచుకోవాలి. ఆయన తొలుత నిన్ను, నీలోని మలినాలను, దొసగులను తొలగిం చుకొమ్మని ఆదేశిస్తే, ఆ ఆదేశాలను శిరసావహించాలి — ఎందుకంటే ఆయన వెలిబుచ్చిన ఆకోరిక అర్థం చేసుకొనదగినది గదా! మీరు మిమ్ములను నిర్మలులుగా, వ్యసనరహితులుగా తీర్చి దిద్దుకోవ టంలో, నిరంతరంగా, నిశ్చలంగా, ఏకాగ్రతతో మీమనసా దిశలో నిమగ్నమయి ఉన్న ఈతరుణంలో మీరు సఫలీకృత మనోరథులు

కాలేని కారణాలను వేటినీ నేను ఊహించలేను. అలాంటి అంశములు నాదృష్టికి గోచరం కావటం లేదు. ఆ విషవలయంనుండి మీరు పూర్తిగా బహిష్కరించటానికి, మీరు వేయవలసిన తొలి అడుగు వాటిని పరిశీలించి, పరికించి గుర్తించటం. తరువాతిఅంశం వాటిని సంపూర్ణంగా నిరాకరించాలన్న దృఢసంకల్పం. ఈ సంకల్ప దృఢత్వంవల్ల ప్రమాదవశాత్తున దారి తప్పి మలినములు, వ్యసనములు మీలో ప్రవేశించినా ఇంకేమాత్రము నీ సహజప్రకృతిలోని భాగస్వాములుగా మిగలక, చివరిదశలో — క్షీణావస్థలో వెలుపల నుండి సలహాల పరపదార్థములు గానే మిగిలిపోతవి. కేవలం ఒక్క చూపు చూచి తిరస్కరించినా, ఆతిరస్కార భావనలో, ఆతీక్షణ వీక్షణలో మలమలమాడి తమంటతామే అదృశ్యమవుతవి. అయితే ఈప్రక్రియ పూర్తికావటానికి చాలా సమయం పడుతుంది. అవి నీకు విలక్షణమైనవిషయాలేమీ కావు; విశ్వమానవ సహజమైన, స్వభావ సిద్ధమైన ప్రాకృతికఅంశాలే అవి. అవి పుట్టి గిడుతూనే ఉంటాయి. వాటి ఆవిర్భావవిజృంభణలెంత సహజమో, అవి అదృశ్యమై అనంత విశ్వంలో విలీనమయి పోవటమూ అంతటినిశ్చయమే. ఎవని దృఢ సంకల్పమైనా భక్తే అయినట్లయితే అది భక్తి ద్వారానే ఆవిర్భవిస్తుంది. తన పూర్ణ రూపంలో భక్తి, నిండైన ఆత్మసమర్పణవినా అన్యమేమీ కాదు. అలాంటప్పుడు సకలధ్యాన ప్రక్రియల, సకల తపోమార్గాల, సకల విధాలైన పూజావిధానాల, పూజల లేదా మంత్రముల అంతిమధ్యేయంగూడా భక్తిగాక మరేమీ అయి ఉండదు. ఆ క్రమంలో సాధన తగురీతిగా ముందడుగు వేసినప్పుడు దైవానుగ్రహం దివి నుండి భువికి దిగివచ్చి సాక్షాత్కారానుభూతి జనించి, పరిపూర్ణంగా పరిఢవిల్లేంతవరకూ వికసిస్తుంది. ఆఅనుగ్రహం కలిగేసమయాన్ని ఆపరమాత్మ వివేకమే నిర్ణయిస్తుంది. అది — ఆయనమాత్రమే చేసేనిర్ణయం. అంతదనుకా వేచియుండగల శక్తిని ప్రతిఒక్కరూ కలిగిఉండాలి. నిజమైన నిరీక్షణ అసలైనగవేషణ.

సర్వం సత్యంగా నిత్యసన్నద్ధమై నిరీక్షిస్తున్నప్పుడు దానిఆగమనం ఆగదు — దాని రాక తప్పదు.

*

తానెవరిపై తనలీలలు ప్రదర్శిస్తున్నాడో వారికి వెంటనే రుచించని, వారు ఆమోదించిమెచ్చలేని దుర్గ్రాహ్యమైన క్లిష్టమైన రీతిలో వింతైనలీలలను ప్రదర్శించేవానిగా చపలచిత్తత గల వానిగా, కృష్ణుని పేర్కొనటం, ఆరీతి విచిత్రమనస్తత్వాన్ని అతనికాపాదించటం పరిపాటి. అయితే అలాంటివైఖరులలో నిగూఢమైన సుతర్కం కూడా చోటుచేసుకొని ఉంది. ఆ కుహనాగోపాలుడు, తనమాయా జాలంనుండి విడివడి నిన్ను సంతోషపరచాలని భావించినప్పుడు నీవు అనుభవించిన క్లేశాలన్నింటికీ ఎంతో ఎక్కువగా పరిహారం కలిగించేలా మహోన్నత ఆకర్షణశక్తితో, మరులు గొల్పుతూ మంత్ర ముగ్ధులను గావించేలా భాసిల్లుతాడు.

*

సకలజీవుల దివ్యసఖుడైన పరమాత్మ, దివ్యసత్య లోకాలను జేరే పరిపూర్ణార్హత మనకు తాను సిద్ధింపజేసేవరకూ, తన మైత్రీభావాన్ని ఒక శత్రువుముసుగులో దాచి ఉంచుతాడు. ఆ అర్హత మనకుచేకూర్చగానే, కురుక్షేత్రంలోలా, జగడాలను, వేదనలను, వినాశనాన్ని, నియంత్రించే యజమాని, తన భీకరరూపాన్ని ఉపసంహరించుకొంటాడు. ప్రసన్నహృదయారవిందంతో, తరచుగా ఆలింగనలలో తేలియాడు ఆసుందర సుకుమార కృష్ణుని కాంతులు తననిరంతరసఖునిపై, సహఆటగానిపై ప్రసరింపజేసి, కలతచెందిన అతనిజీవాత్మను, నిర్మలమైననేత్రాలను వెలిగింపజేస్తాయి.

∴

గీతాచార్యునిగా శ్రీకృష్ణుడు

దివ్యచైతన్యమొక్కటే నిత్యసత్యము. ఈ దృశ్యమానజగత్తులోని చరాచరరూపజాలమంతయు, ఆపరమాత్మ రూపాంతీకరణమే. ఆ ఏకైకసత్యపు సహజరూపాకృతియో లేక సృజనాత్మక కల్పనావిష్కారమోదప్ప అన్యమేదియునూ ఈకనిపించే ప్రకృతిలో వికసించదు. విశ్వమంతా విశ్వేశ్వరుని చైతన్యవింగడమే గనుక, సృష్టిలో చేతన ఉన్న ప్రతిజీవియు, సామ్యముగనో లేదా మరేదో ఒకరీతినో నశ్వరనామరూప పూర్ణజగతిలోనికి దిగివచ్చి తాదాత్మ్యమందిన అనంతుడే. కాని, ఈ లీలావిలాసమంతయు ఓమనోజ్ఞమైన మేలిముసుగు. మహోన్నతమైన మనోజ్ఞదివ్యచైతన్యస్వరూపమునకూ, కొంతమేరకో లేక పూర్తిగానో అజ్ఞానావృతనశ్వర దేహములలో పరివేష్టించిన చైతన్యమునకూ మధ్య ఓ పరంపరానుగత అంతరమధివేష్టితమై ఉన్నది. క్షేత్రజ్ఞుడైన భగవానుడు మానవునిలో నివసించే అనంతమూర్తీభావం కాగా మానవ రూపంలో మహినవతరించే భగవదవతారములు అనంతచైతన్యానికి బాహ్యాజగత్తులో అద్దంపట్టే సంకేతాలు. దానివికాసానికి మేలిఅనురూపాలు. జీవులలో అంతర్యామిత్వం, తానే సర్వమని చాటే నిత్యసత్యం — ఆ రూపాలలో సృష్టిలోనికి తాను సృజనాత్మకంగా దిగిరావటం జీవత్వపు తొణికిసలాటల్లో అమరత్వం నిలపటానికి అనంతచైతన్యపు లీలావిలాసం. గీతయందు అర్జునాఖ్యుడైన మానవాత్మతో మనసువిప్పి మాట్లాడిన దివ్యాత్మస్వరూపుడైన శ్రీ కృష్ణుడే, జీవులందలి అంతరాత్మ. ఆ పరమాత్మే అనంత చైతన్యం. తద్వికాసమే విశ్వం. ఆ వాణియే జీవన పరమార్థాన్ని ప్రకాశితం గావిస్తుంది. దైవలీలావిలాసాన్ని విశదం చేస్తుంది. ఆ క్షేత్రజ్ఞుని దివ్యహస్తమే ఆపదుద్ధారకమై, అభయహస్తమిడి, అజ్ఞానమును బాపి, దివ్యజ్ఞానస్ఫూర్తిని కలిగించి, అవసరమైనప్పుడు అండగానిలిచి తాపత్రయ తాపంనుండి విముక్తిని ప్రసాదిస్తుంది. అనవరతం మానవుని అంతరంగంలో ఏకాంతంగా

అనంతంగా విలసిల్లే ఆ దివ్యచైతన్యమే, విధివికృతులకు నికారస యిన విరుగుడు. దివ్యచైతన్యదీప్తుల వికాసాన్ని నశ్వర ప్రకృతివిలాసాలపై అమృతమయవీచికలుగా నింపు దివ్యజ్ఞానవీచిక. దివ్యజీవన రాగ విపంచిక. ఇది, ఇదేభావన — ఏదో ఒక రూపంలో తద్భావన తనకు చేరువవ్వాలనేదే, అనాదిగా సనాతనభారతీయధర్మ అంతరంగపు అభిలాష. తనఅభిలాష — అర్చామూర్తుల ఆరాధనద్వారాగాని, అవతారమూర్తుల షోడశోపచారపూజలద్వారాగాని, లేదా జగదేక గురునిఆత్మను అనన్యంగా, ఏకీకృతంగా, సువిదితంగా, సమభావ సమైక్యంగా ఎఱుకపరచే ఇహలోకగురువును నిశ్చలమానసంతో నిరవధికంగా సేవించటం ద్వారాగాని — ఏ రీతినైనాసరే, సఫలీకృతం కావాలన్నదే భారతీయధర్మపు ఆత్మ. ఈ అంతరాత్మ నిజ తత్త్వ సాక్షాత్కారానికి, ఆదివ్యచైతన్యతేజోశక్తులు, జీవాత్మ తేజోశక్తులతో ఏకీకృతమై, దివ్యసంగమమై, దివ్యజీవనక్రమమై ప్రకృతి పరిఢవిల్లడానికి, అనంతదివ్యప్రేమావాసమే జీవాత్మ పరమాత్మల ఏకైకదివ్యావాసముగ అలరారటానికి — ఆవిధానాల ద్వారా, సనాతనధర్మభారతి అవిశ్రాంతంగా పరిశ్రమిస్తున్నది — రూపరహిత దివ్యచైతన్యవిస్తృతి ప్రకృతిరూపచైతన్యంలో అనంతంగా ఆవిష్కరించటానికి అభిముఖమై.

కృష్ణుని చారిత్రకఆధ్యాత్మిక నేపథ్యవిశ్లేషణలో పైనుడివిన అవతారాంతర్యామిత్వములు ప్రధానాంశం కాగా చారిత్రక కృష్ణుడు మహాభారతసంగ్రామంలో తాను ప్రత్యక్షంగా అస్త్రశస్త్రములను చేపట్టి ఆజిలోనిలిచి నేతృత్వంనెఱపి సమరంసాగించక, నేపథ్యంలోనిలిచి నిగూఢంగా తన అదృశ్యహస్తాన్ని ఉభయ తారకంగా ఉద్దీపితం చేసినఉదంతం ఉదాత్తమమైనద్వితీయాంశం. దాని రహస్యగంభీరత అతనికేఎఱుక, ఆ అదృశ్య అభయహస్తపుకేళీవిలాసం విశ్వానికే విశ్వాసం. అందుకే ఆసంగ్రామం ప్రపంచంలోని మానవాళి సమస్తమూ నెఱపిన సంగ్రామం. సర్వజాతులూ సలిపిన పోరాటం. కొందరుఆ సంగ్రామంలో ఏలాభాన్నీ లక్ష్యంగా గైకొనక, నిస్వా

ర్థంగా ఆమహత్తర ఉద్యమ అంతిమలక్ష్యసాధనకు తమవంతు సాయాన్నందించటానికి బరిలోనికి దిగినవారు. వారికి కృష్ణుడు నాయకుడు. ఆ సంగ్రామమహత్తరసంకల్పానికి వైరిపక్షంలో నిలిచి ఎదురొడ్డినవారికి ఆయనా విరోధియే. కొందరి దృష్టికి ఆయన అనాదిగా ఉన్న సత్సంప్రదాయాలను, సువ్యవస్థితసనాతనసత్యధర్మ వ్యవస్థను, చెడును ప్రోత్సహించి, దుష్టత్వాన్ని ప్రేరేపించటంద్వారా సమూలంగా నాశనంచేయటానికి దోహదం చేసే వానిలా కనిపించాడు. ఆయన విరోధులవ్యూహాలని చతురతతో భంగపరచి, వారి దుష్టపన్నాగాలను చిత్తుజేసి మట్టి గరపించినాడు. అవసరమైనపట్ల కొందరిని మట్టుపెట్టినాడు. మరికొందరు ఆమహాసంగ్రామ మహత్తర సంకల్పసాఫల్యతకు చివరకంటా నిలబడటానికి సంసిద్ధులైన ప్రతినిధులు. వారికావసుదేవసుతుడు సహాయకుడు, సఖుడు, సలహాదారుడు. ఆ మహాసచివుడు, ఆ దివ్య సఖుడు, ఆ అంతర్యామి, ఆ అవినాశుడు యత్నకార్యములు సజావుగా సహజరీతిలో సాగిపోవుచున్ననూ, లేదా తనపక్షము వహించి యత్నిస్తున్నవారు అరివర్గములు కల్పించు అడ్డంకులకు లోనై కష్టాలు పడుచున్ననూ, ఆకష్టముల నెదుర్కొని, ఆ ఆటంకములను తొలగించుకొని ఆధిపత్యములకు చేరువగు సాధనాక్రమంలో వారికి కంటబడడు. వారిదృష్టికి గోచరముగాడు. ఒకవేళ కనిపించిననూ కొంచెమూరటను కల్పించుటకే కనిపించును. అయితే సకల సంక్లిష్ట సందర్భములలోనూ అతని అభయహస్తం అదృశ్యంగా కదలాడుతూనే ఉంటుంది క్రమానుగతంగా. అయితే దృశ్యమానజగత్తులో జీవుల చర్మ చక్షువులకది కానమిచే, భగవంతునికి ఉపకరణములు మాత్రమే అయినజీవులు, తాము పనిముట్లనుమాటను మరచి తామే ఆకార్యక్రమములకు కర్తలమని కర్తృత్వము నాపాదించుకొందురు. సామాన్యులమాట ఏమి — నరనారాయణులలో నరుడు తానైన అర్జునుడు నారాయణుడే తానైన తనకత్యంతసన్నిహితమిత్రుడౌ కృష్ణునికతని సంకల్పసాధనలో ప్రముఖోపకరణమయ్యూ, తానుపకరణమునేయను సత్య

మును మరచి, ప్రథమమున తానే యుద్ధమునకు కర్తనని సంభావించిసాగెను. చివరకు, తాను తనదైవసఖుని నిజతత్వములు అంతదనుక నిజముగనెరుగలేక పోయితినని ఒప్పుకొనవలసివచ్చెను. అర్జునుడు కృష్ణునినుండి జ్ఞానబోధనందుచుండెను. అతని అమేయశక్తిని పొందుచుండెను. అతనిని తాను ప్రేమించి అతని ప్రేమను తాను పొందుచుండెను. అయితే చివరివరకూ అవిఅన్నియూ అర్జునుని ప్రజ్ఞద్వారానే లభ్యమగుచున్నట్లు భాసింపజేసి అర్జునునిఅహామును కృష్ణుడు నిలుపుచునే వచ్చెను. తన నిత్యసత్సతను, దివ్యచేతనను అతనికెఱుక పరచలేదు. ఎఱుగునటుల అర్జునుని మలచుటకు త్వరితపడనూలేదు. తనను తానెఱుక పరచుకొనుటకు, తన విశ్వరూపమును అర్జునునకు అవగతము గావించుటకు, అర్జునుడు మోహాము వీడి నిజజ్ఞానమునందుటకు, నింపాదిగా కృష్ణుడు పరిస్థితులన్నియూ మహాసంగ్రామమునకు ద్రోవతీసి, కురుక్షేత్ర రణరంగంలో పాండవ కురుసేనలు కాలుమోపునంతవరకూ నిరీక్షించెనేగాని పెదవికదపలేదు; ఆచరణకురుకలేదు. చివరకు ఆ రణరంగంలో తాను కాలు మోపినాడు. అదిగూడ యోధునిగాకాదు. మహాసంగ్రామపు అంతిమ లక్ష్యాన్ని తనకదలికలలో నిలుపుకొని నరనారాయణ సఖ్యానుభూతులతో సాగే పార్థునిరథంలో దానిని నడపటానికి సారథిగా ఆసీనుడైనాడు. అప్పుడు పెల్లుబికింది గీతాసారం, విశదమయింది విశ్వరూపం — అప్పటివరకూ తానెన్నిక చేసుకొన్న వారికి సైతం తన అవతారతత్వాన్ని ఎఱుకపరచని ఆయన ఆ దిశగా ఆయత్తమవగా.

పైన విశ్లేషించిన విధంగా కృష్ణుని రూపం మానవునిలోని దివ్యచైతన్యకలాప ప్రతీకగా ద్యోతకమవుతుంది. మనలోని అజ్ఞానాహంకారములద్వారా మనమే మనంచేస్తున్న కర్మలకు కర్తల మని సాగుతున్నాము, కర్మఫలములుకూడ మనగొప్పేయని డాబులు చెప్పుకుంటూ — ఆత్మస్తుతిలో ఆత్మనిజస్థితిని మఱుగుపరుస్తూ. మనలను కదలింపజేయు దానిని గూర్చిన జ్ఞానము కూడ మన ఎఱుకకు మృగ్యమే. అప్పుడప్పుడూ ఏదో ఓఅస్పష్టమైన కాంతి

పుంజం లేదా ప్రత్యేకప్రజ్ఞ మనచైతన్యకారణంగా మనకదలికల ప్రేరణకు మూలంగా ద్యోతకమవుతుంది. ఆ మౌళిక కారణాలు గూడ మానవమేధోవిభవావిష్కారములుగా, మానవవిజ్ఞానశక్త్యాకాంక్షలు విరబూసిన విభూతులుగనే భాసించును. అసలైనవాని మూల తత్త్వము నెరుగకయే మనము వానిని గుర్తించి ఆరాధింతుము. ఈ ప్రక్రియ, దృశ్యమానజగత్తు నిజస్వరూపము సాక్షాత్కారమై మనలను విస్మయపరచునంతవరకూ సాగుచుండును. స్వస్వరూప సాక్షాత్కారము మనలనవాక్కులను చేయునంతదనుక ఈముసుగు మనముందు కదలాడుచునే ఉండును. అవతరించిన పరమాత్మ వ్యవహారము అంతరజీవనవిషయమునకే పరిమితముగాక సమస్త మానవజీవన వ్యవహారములకును విస్తృతమగును. సాధారణముగా మనపరిధి కందని మనకంటివెలుగు కానని ప్రాపంచికఅస్పష్టతలను, అసంగత విషయములనుసైతము అవతారపురుషుడే చేపట్టి, పరిశీలించి, సవరించి వెలుగులోనికి దెచ్చును. జీవాత్మపరమాత్మల దివ్యసఖ్యమునకు కృష్ణార్జునులసఖ్యత సంకేతము. ఈ దివ్యసఖ్యత వివిధ భారతీయగ్రంథములలో విశదీకరించిన మూడు కథలలో విస్పష్టము చేయబడినది. ఆ కథలలో ఇంద్రుడు, కుత్సుడు కలసి ఒకటిగా ఒకే రథమునందు స్వర్గమునకు పయనించిన వృత్తాంతము ఒకటి. ఒకే వృక్షముపై నివసించిన రెండుపక్షులను గూర్చిన ఉపనిషత్కథ రెండవది. జ్ఞాన సముపార్జనకై కలసి తపమాచరించిన నరనారాయణ తపస్సుల జంటకథ మూడవది. ఏ దివ్యజ్ఞానముచేత, గీతలో ప్రవచించినరీతిగా సర్వకర్మలు పరమోచ్ఛ స్థితిని చేర్చునో ఆజ్ఞాన భావమే ఆమూడుకథల చిత్రీకరణలోనూ గుర్తుంచుకొనబడినది. ఇక్కడ దైవమేతానైన కృష్ణునిప్రమేయమున్న కృష్ణార్జునుల విషయంలో జ్ఞానమును గూర్చుకర్మ మౌళికము. నరనారాయణస్వరూపులుగ బదరికావనమున ప్రశాంతవాతావరణంలో జ్ఞానమును పొందుటకై తపమాచరించిన ఆనాటి సందర్భమునకు భిన్నమైనది, కృష్ణార్జునులుగా జీవాత్మపరమాత్మ సంకేతములైన వారు భీషణ రణ

రంగంలో శస్త్రాస్త్రములను బట్టి యుద్ధానికి సన్నద్ధమై నిలిచిన కురుక్షేత్రసంగ్రామసందర్భము. ఇట అర్జునుడు యోధుడు. కృష్ణుడా పార్థునికి రథసారధి. కర్మక్షేత్రమైన కురుక్షేత్రమున ధర్మస్థాపనకు నిలచిన కర్మయోధుడు దివ్యజ్ఞానమే తానైన కృష్ణుడు. అందుచేత గీతాచార్యుడు, జ్ఞానస్వరూపునిగనే తనను తానావిష్కరించుకొను మానవునియందలి దైవంగానేకాక, ఈ కర్మ ప్రపంచమునంతనూ నిర్వహించు మానవునియందలి మాధవుడు గూడా తానేయగును. మానవజాతి మనుగడ, తిరుగడ యంతయూ దైవముకొరకే. అతని సంకల్పసిద్ధికే, అతని కర్మలనాచరించుటకే జీవులు తపిస్తున్నారు, జపిస్తున్నారు, శ్రమిస్తున్నారు. అందులోనే తరించాలని పురోగమిస్తు న్నారు. ఆ దివ్యచైతన్యమును తమలో ప్రతిఫలింపజేసుకోటానికి పరితపిస్తున్నారు. తమ భువిజీవనంలో దివిదివ్యజీవనం సమీకృ తమై విలసిల్లాలని, దానిరాకకై నిరీక్షిస్తున్నారు. సర్వకర్మలయజ్ఞముల గుట్టు దెలిసిన పరబ్రహ్మస్వరూప గురువతడు. సమస్తమానవాళిని నిశ్శ్రేయసపదమునకు జేర్చు ప్రాణ మిత్రుడతడు — పరమ మిత్రుడతడు.

అదీ గీతోపదేశం చేసిన దివ్యగురునిస్వరూపం. అతడు అనంతమూర్తి. ఆ సనాతనావతారం సకలజీవకోటికీ స్ఫూర్తి. అతడు మానవచైతన్యంలోకి దిగివచ్చిన పరమాత్మ; సర్వాంతర్యామియై, సకలజీవుల హృదయములందు కొలువుదీరినజీవాత్మ. అతడు వ్యష్టిని, సమిష్టిని తెరవెనుకనుండి నడుపు జగన్నాటకసూత్రధారి. తననుండితాను వెలువరించినవిశ్వమందలి సకలరూపములను, భావ నలను, భావములను, భాషలను, శక్తులను, యుక్తులను, వ్యూహాము లను, నేపథ్యమున తానుండి నియంత్రించువాడు. జీవుల మనస్సును, బుద్ధిని, చిత్తమును, అహంకారమును తనచిత్తముమేరకు నియం త్రించి వారిచిత్త ప్రవృత్తులను చిత్రముగ నాడించువాడు. జీవులను చిత్తగించు కర్తలుగనే చిత్రించి చిత్తగించువాడు. విశ్వమయుడు, తాను విశ్వసించి విశ్వాసనీయముగ తనను తాను వింగడించుకొన్న

వికృతి సకలప్రకృతి. అందుకే అవని అతని లీలావిష్కారమునకు భూమిక. సృష్టినేపథ్యమున దాగిన ఈగూఢార్థమును విశదపరచు కొని ఈ మాయముసుగును ఛేదించినచో మన బాహ్యాత్మ చాటున నున్న అగోచర దివ్యగురుస్వరూప వాస్తవాత్మ అభివ్యక్తమగును. అలా స్వస్వరూప సాక్షాత్కారమును పొందినచో, అన్యమేదియు గోచరించక సమము సంసిద్ధమగును. అట్టి సమస్థితిన దైవమునందు మనఉనికిని వీక్షించి; ఆ ఏకాత్మస్వరూపునకు మన సర్వస్వమును సమర్పించి అతనిలో మనము ఏకీకృతమై; సదా పుట్టుచుగిట్టుచు తరలెడు మనమనోప్రక్రియలను దివ్యచైతన్య స్వరూపుని పరిపూర్ణ ప్రకాశములో సంవిలీనము గావించి; సంక్లిష్టము, చంచలమునైన మనసంకల్పములను, వ్యవహారములను, విస్తృతము, అవిభక్తము ప్రకాశమానమునగు పరంధామునిఅనంత సంకల్పముతో జతకల్పి; ఎట్టిజాగునులేక వెన్వెంటనే విషయలోలములైన ఐహికవాంఛలను, భావోద్వేగములను, ఇంద్రియ విజృంభణలను సచ్చిదానంద స్వరూపుని స్వయంసిద్ధపూర్ణానందవహ్నిలో పూర్ణాహుతిగావించి; ఆ అర్పణద్వారా, ఆపరిపూర్ణానందస్వరూపదివ్యగురువును సంతుష్టి పరచినచో, మనఊర్ధ్వముఖప్రయత్నములలోని శ్రమయంతయు ఉపశమించి, మనోరథ మీడేరి అవిరళశాంతివీచికలలో ఓలలాడు దుము. అట్టిప్రశాంతతను గూర్చు కృష్ణుడేజగద్గురువు. అతనికన్న అన్యమైన గురువుల మహోపదేశమంతయూ అతని సనాతనజ్ఞాన సాగరమునుండి నింపుకొనిన కమండలోదకమే. ఆ జ్ఞానసర్వస్వము నుండి సేకరించినపీలికలే. ఆఓంకారనినాదప్రతిధ్వనులే. పాక్షికములే. మన ఆత్మలు శ్రుతిగల్పవలసినది ఆకృష్ణుని మురళీనాదానికే — జాగృతమవవలసినది ఆయనవాణికే.

∴



శ్రీమాత ఒకమారు ఈ క్రింది విషయాన్ని తెలిపారు

నేను ఒకాయనను కలిశాను. బహుశా నాకప్పుడు 21 సంవత్సరాలేమో, 20 లేక 21 అనుకొంటాను. అతను హిందూదేశస్థుడు. హిందూదేశంనుండి వచ్చాడు. నాతో గీతనుగూర్చి మాట్లాడాడు. అది ఒకఅనువాదం — అది ఒకఅసంగతమైనఅనువాదం కూడా. దాన్ని చదువమని సలహా నాకుఇచ్చాడు. దానికి వివరణ గ్రంథాన్ని కూడాఇచ్చాడు. అది తనవివరణ గ్రంథం అని నాతో చెప్పాడు. గీతను చదువు, గీతయొక్క ఈఅనువాదం అంత సమగ్రమైనది కాదు, అయినా ఫ్రెంచిభాషలో ఉన్నది ఇదిఒక్కటే అని చెప్పాడు. అప్పుడు నేను మరి ఏ ఇతర భాషలలోని గ్రంథాలను అర్థంచేసుకొనేస్థితిలో లేను. దానితోపాటు ఆంగ్లానువాదాలు మరీఅధ్వాన్నంగా ఉండేవి. అవి నావద్ద లేవు. అప్పటికి శ్రీఅరవిందులు తమ గీతా వ్యాసాలు వ్రాయలేదు.

అతను ఇంకా చెప్పాడు. "గీతనుచదువు, కృష్ణుణ్ణి నీ అంతర్యామియైనదైవానికి సంకేతంగా తీసుకో" అని. అతను చెప్పినదంతా ఇంతే. దాన్ని ఈవివరణతో చదువు "గీతలోని కృష్ణుడు అంతర్యామిగా ఉన్న దైవానికి ప్రతినిధి, నీలో ఉన్న దైవం" అని. ఒక నెలలోపల ఆ కార్యం (దైవంతో చేతనాత్మకమైన నిరంతర సాయుజ్యము) పూర్తి అయిపోయింది.

శ్రీకృష్ణుడు – అవతారమూర్తి

అవతారమనగా దివ్యచైతన్యతత్వములు మానవశరీరం ద్వారా అభివ్యక్తమగుట.

*

దివ్యచైతన్యము, శక్తి, మానవరూపాన్ని ధరించి, మానవ క్రియాకలాపాలనవలంబించి, తమ శక్తులను, సామర్థ్యములను బాహ్యావర్తనమునందు ప్రకటించుటయేగాక, ఆత్మజ్ఞానమును గూడ గలిగియుండుట. జన్మను పొందనిఅది తన్నుతానెరిగి, మానసికసత్త పరిధిలో జననమందు జన్మించి వర్తించుటయే నిబంధనాత్మక అభి వ్యక్తపు ఉన్నతస్థానము. అది దైవముయొక్క పూర్ణసచేతనావరోహ ణము. దీనినే అవతారమంటారు.

దివ్యలక్షణ మొక్కటే చాలదు. ఆపరమాత్మయొక్క అంతః శ్చైతన్యముకూడ ఉండవలెను. ఆయనదివ్యసాన్నిధ్యము అవతార ధారియైన మానవజీవితాన్ని నిర్వహించవలెను. మానవ గుణముల స్థాయిపెరుగుదల అవతారపురుషని యొక్క ఒక ముఖముమాత్రమే. అవతారంలో మరియొక ప్రత్యేకఅభివ్యక్తత (manifestation) కూడా ఉన్నది. దివినుండి భువికి దైవంయొక్క జననం. ఒక మానవవ్యక్తి రూపంలోనికి శాశ్వతుడు, విశ్వవ్యాపకుడు అగు భగవంతునిఅవరో హణ — ఆత్మానాం సృజామి — తెరవెనుకనే కాక, బాహ్యానైజంలో కూడా.

*

అవతారం ఒకఆధ్యాత్మికప్రవర్తగా ఉండవలసిన నిర్బంధ మేదియులేదు — వాస్తవానికి ఆయన ఎన్నటికీ కేవలంఒక ప్రవక్త కాదు. ఆయన అనుభూతినిపొందువాడు, సంస్థాపకుడుకూడ — బాహ్యావిషయములలోనేకాదు, బాహ్యంలో కొంత అనుభూతిని పొందినప్పటికి, నేను చెప్పినట్లు క్రమానుగతస్థితుల ద్వారా దైవం దిశగా సాకారదైవం యొక్క పరిణామమగు, ఇహలోక పరిణామానికి

అవసరమగు, అతిముఖ్యమగు మరియు సమూలమగు దానిని స్థాపించువాడు.

*

అవతారము దిగివచ్చి నిర్వర్తింపవలసిన కార్యము, ఆయన జననం వలెనే, రెండురూపాలను, రెండుఅర్థాలను కలిగి ఉండును. అది బాహ్యప్రపంచంపై పనిచేయు దైవశక్తియొక్క వెలుపలివైపును కలిగియున్నది. అక్కడనిలుపుటకు, దైవశాసనమును తిరిగితీర్చిదిద్దుటకు ఉన్నది. ఆ దైవశాసనంచే మానవాళి దైవంవైపునకు పయనించుకృషిని, ఖచ్చితమగు తిరోగమనము నుండి ఆపుటకు, అందుకు బదులుగా చర్య-ప్రతిచర్య అను నిబంధన, పకృతి పయనించు పురోగమన-తిరోగమనములలయ ఉన్నప్పటికీ దృఢముగా ముందుకు కొనిపోవుటకు వీలగును. అది వ్యక్తిఆత్మపై, జాతిఆత్మపై పనిచేయు దైవంవైపునకు పోవు చైతన్యపుదివ్యశక్తియొక్క అంతరంగభాగమును కలిగియున్నది. అందుచే అది మానవునిలో దైవమును గూర్చిన స్ఫురణయొక్క క్రొత్తరూపములను గ్రహించగలదు. దాని ఊర్ధ్వాభిముఖస్వీయావిష్కరణశక్తిలో అది నిలుపబడి, నూతనముగావింపబడి, సుసంపన్నము గావింపబడగలదు. మానవాళిలోని చొరవగలబుద్ధి తరచుగా ప్రేరేపణలకులోనై ఊహించునట్లుకాక అవతారము కేవలంఒక గొప్ప బాహ్యకార్యమునకై దిగిరాదు. కార్యము మరియు సంభవము తమలో తాము విలువ లేనివి. అయితే అవి ప్రాతినిధ్యము వహించు శక్తినుండి, అవి చిహ్నములుగానుండు భావమునుండి, సేవచేయుటకైయుండుశక్తినుండి మాత్రమే తమ విలువను గ్రహించును.

*

గీతలో అవతార బాహ్యకార్యం ధర్మ పునఃసంస్థాపనగా వర్ణింపబడినది. ఒకయుగమునుండి మరియొకయుగమునకు ధర్మం తగ్గినపుడు, క్షీణించినప్పుడు, తనశక్తిని కోల్పోయినప్పుడు, దానికి వ్యతిరేకమగు అధర్మం ఉద్భవించి బలోపేతమై హింసించినప్పుడు

అవతారము దిగివచ్చి ధర్మాన్ని తిరిగి పూర్వపుశక్తిలోనికి ఉద్ధరిం చును. అప్పుడు భావనలోనివిషయాలు సర్వవేళలా కార్యాచరణ విషయములద్వారా మరియు తమప్రేరణలను గౌరవించు మానవుల ద్వారా ప్రతిఫలింపబడును. తన అత్యధిక మానవ మరియు బాహ్య నిబంధనలలో అవతారపరమావధి ప్రతిఘాతఅంధకార పాలనచే హింసింపబడుధర్మార్థులకు విముక్తిని కలిగించుట, మరియు ధర్మ తిరస్కారమును నిలుపుటకై యత్నించు క్రూర కర్ములను నిర్మూలిం చుట అగును. అయితే ఉపయోగింపబడు భాషకు సులభంగా నిస్సా రమగు, అసంపూర్ణమగుఅర్థం ఇవ్వబడవచ్చు. అది అవతారపుఅర్థం యొక్క ఆధ్యాత్మికగాంభీర్యాన్ని పూర్తిగా లేకుండా చేయగలదు. ధర్మమనుపదము నైతిక, ప్రయోగాత్మక, సహజ, తాత్విక మరియు ఆధ్యాత్మికప్రాముఖ్యత కలది. దానిని వీటిలో ఏభావంతోనైనా, తక్కినవాటితో సంబంధంలేకుండా, ఉపయోగించవచ్చును. పూర్తిగా నైతికమగు, పూర్తిగా తాత్త్వికమగు లేక పూర్తిగా మతపరమగు భావంలో. నైతికముగా అది న్యాయశాసనము, ప్రవర్తన యొక్క నైతిక నిబంధన లేక ఇంకనుఎక్కువ బాహ్యప్రయోగాత్మక ప్రాము ఖ్యతలో సాంఘికరాజకీయన్యాయం, లేక ఇంకా సులభంగా సాంఘి కశాసనాచరణ అనుఅర్థమునిచ్చును. ఈభావంలో వాడినప్పుడు అన్యాయం, అధర్మం, హింస నెలకొన్నప్పుడు అవతారము సన్మార్గు లనురక్షించుటకు, దుర్మార్గులనుహతమార్చుటకు అధర్మాన్ని, దౌర్జ న్యాన్ని ఛేదించుటకు, మానవాళి నైతిక సమతుల్యాన్ని పునరుద్ధరిం చుటకు దిగివచ్చునని గ్రహింపవలెను.

ఆ విధంగా శ్రీకృష్ణునిఅవతారాన్ని గూర్చిన జనప్రియ మరియు పౌరాణికకథనం ప్రకారం దుర్యోధనుడు, అతని సోదరు లలో రూపం దాల్చిన అధర్మం భూమికి భరింపరానిభారం కావ డంతో, ఆమె, భగవంతుని దిగివచ్చి తనభారాన్ని తగ్గించమని ప్రార్థించవలసివచ్చింది. తదనుసారంగా విష్ణువు కృష్ణావతారుడై పీడింపబడినపాండవులకు విముక్తినికలిగించి అధర్మపరులైన కౌర

వులను హతమార్చాడు. అంతకుమునుపటి విష్ణువుఅవతారాల అవరోహణను గూర్చి కూడా అదే విధమైన కథనం ఇవ్వబడింది. అధర్మపూరిత రావణునిదౌర్జన్యాన్ని నిర్మూలించుటకై రామావ తారం, సైనిక మరియు రాచరికపుతెగకు చెందిన క్షత్రియుల అధర్మ యుతనిరాటంకస్వేచ్ఛను నిర్మూలించుటకై పరశురామావతారం, రాక్షసుడగు బలిపాలనను నిర్మూలించుటకై వామనావతారం. అయితే సువిదితమైనట్లు అవతారము యొక్క సంపూర్ణప్రయోగశీల నైతిక లేక సాంఘికరాజకీయపరమావధిని జనప్రియ మరియు పౌరాణికరూపం లోనికి నెట్టబడుట అవతారమహత్తును గూర్చిన సరియగువివరణను ఇవ్వదు. అది దానిఆధ్యాత్మిక భావనను తెలుపదు. ఈబాహ్యోప యోగమే సర్వంఅయినచో, మనము బుద్ధుని, క్రైస్తును, వేరుచేయవ లసియుండును. ఎందుకనగా వారి పరమార్థం పాపకర్ములనుహత మార్చి మంచినిప్రసాదించుట కానే కాదు. కాని సర్వమానవులకు ఒకక్రొత్తఆధ్యాత్మిక సందేశాన్ని, దైవీభావాభివృద్ధి మరియు ఆధ్యాత్మి కఅనుభూతియొక్క ఒక నూతన శాసనాన్ని తెచ్చుట. దానికి బదు లుగా ఒకధార్మిక, ఆధ్యాత్మిక జీవితం అను అర్థాన్నిచ్చు మతపరమగుభావాన్ని మాత్రమే ధర్మం అను పదానికి ఇచ్చినచో, మనము దానియొక్క మౌలికభావాన్ని పట్టుకున్నట్లే. అయితే అవ తారము చేయుపనిలో ఒక అతిముఖ్య భాగాన్ని విడనాడు ప్రమా దంలో ఉండగలము. భగవానునిఅవతారములచరిత్రలో ఎల్లప్పుడు అనివార్యంగా ద్వివిధాత్మకకార్యాన్ని చూస్తాము. ఎందుకనగా అవ తారము మానవజీవితంలో భగవంతుని కార్యాలను, ప్రపంచంలో భగవంతుని ఇచ్ఛా, జ్ఞానములమార్గాన్ని అవలంబిస్తుంది. ఆత్మలో అంతరంగఅభివృద్ధిచే, జీవితంలో బాహ్య పరివర్తనచే తనకుతాను ఎల్లప్పుడు అంతర్గతంగాను, బాహ్యంగాను సఫలీకృతం చేస్తుంది.

అప్పుడు మనం అవతారపుకార్యాన్నిగురించి గీతలోనున్న వివరణను అర్థంచేసుకొనుటకు, ధర్మంయొక్క భావనను, దానిసం పూర్ణ, అగాధ, విశాల దృష్టిలో, దైవేచ్ఛ, జ్ఞానం, మానవాళి పరి

ణామం, దాని పరిస్థితులఫలితాలను జాతిజీవితంలో జరిపించు అంతరంగిక మరియు బాహ్యాశాసనంగా గ్రహించవలెను. భారతీయ భావనలో ధర్మమనగా కేవలంమంచిది, క్రమమైనది, సత్ప్రవర్తన, న్యాయమైనది, నైతికమైనది మాత్రమే కాదు. అది ఇతరులతోనూ ప్రకృతితోనూ, దైవంతోనూ మానవుని సర్వసంబంధాల సంపూర్ణ పరిపాలన. ఒక దైవికముఖ్య సూత్రం కార్యాచరణరూపాలలో, విధులలో, అంతర, బాహ్య జీవితవిధానాలలో పనిచేయుట; ప్రపంచంలో ప్రతిరకపు సంబంధాల క్రమపద్ధతీకరణ అనుదృక్పథంతో భావించుట. మనం ఆధారపడునది, మనఅంతర, బాహ్యాకార్యక్రమాలను ఒకటిగా సంయోగపరచునది అను రెండింటికలయికయే ధర్మము. దాని ప్రధాన భావంలో ధర్మమనగా మనకార్యాలనన్నిటినీ రహస్యంగా నిబంధించు మన్నైజపు మూలశాసనం. ఈ భావంతో ప్రతి జీవి, తెగ, జాతి, వ్యక్తి, సమూహం దాని స్వీయధర్మాన్ని కలిగి వుంది. రెండవదిగా మనలో అభివృద్ధిచెంది అభివ్యక్తంకావలసిన దైవప్రకృతి ఉంది. ఈభావంలో ధర్మమనగా మనసత్తలో అది పెరుగుటకు అవసరమగు అంతరంగశాసనం. మూడవదిగా దివ్యాదర్శం వైపుకు మన స్వీయపెరుగుదల, మానవజాతి పెరుగుదల రెండింటికి అత్యుత్తమంగా సహాయపడుశాసనం. దానితో బాహ్యంగా పోవు మన ఆలోచనలను, కార్యాన్ని ఒకరితోమరియొకరికుండు సంబంధాలను మనము పర్యవేక్షించుకొనెదము.

ఇతర ప్రత్యేకబోధనలకన్నా సర్వజనసమ్మత, సంయోజిత గీతాబోధనలో ఈ విషయాలు విశాలమగుఅర్థాన్ని పొందుచున్నవి. ఏకత్వానికై ఇక్కడ సార్వజనీనవేదాంతఏకత్వం ఉంది. దానితో ఆత్మ సర్వాన్ని తనలో, తనను సర్వంలో దర్శించి సర్వజీవులతో ఏకమవుతుంది. కావున ధర్మంఅనగా దైవాన్నికోరువారు నివసించు మొత్తంసంఘాన్ని ఒకటిగాబంధించునది. నైతిక, సాంఘిక, మత నిబంధనలతో ప్రారంభించి సర్వమానవ సంబంధాలను ఒక ఉన్నత దైవభావానికి తీసుకొనిపోవుట. అది బ్రహ్మ చైతన్యాన్ని తెలుపు

దానిని ఉద్ధరిస్తుంది. ఆశాసనం ఏకత్వశాసనం; సమానత్వపు, విముక్తత్వపు నిర్మోహ, దైవపర్యవేక్షితకార్యము, దైవజ్ఞానపు, ఆత్మజ్ఞానపు ప్రదీప్తము; సర్వనైజము, సర్వకార్యము తనవైపునకు తెచ్చుకొనుట; దానిని దైవసత్త మరియు దైవచైతన్యం వైపు తీసుకొనుట; దైవ ప్రేమను పరమశక్తిగా మరియు జ్ఞానమునకు కార్యానికి మకుటంగా గ్రహించుట. ప్రేమతోను, ఆరాధనతోను భగవంతుని కోరుటను గీత వివరించినపుడు సంఘము లేక దైవసభ్యత్వపు భావనకు ఆధారంగావున్న దైవంపై ప్రేమ, దైవంపై వాంఛలోవున్న స్నేహం, పరస్పర సహాయభావం తేబడుచున్నది. అయితే ఈ బోధనలోని యదార్థం సర్వమానవాళి, సర్వప్రపంచం ఈధర్మంవైపు నడిపించుచున్నది. ప్రతిమానవుడు తనశక్తికొలది – "మానవులు ప్రతి మార్గంలోను అనుసరించునది నా మార్గమే" ఆ దైవాన్వేషకుడు అందరితో తానొకడై, వారి సంతోషవిషాదాలను, వారి జీవిత సర్వాన్ని తనదిగా చేసుకొని, ఆవిముక్తుడు అన్నిజీవులతో అప్పుడే ఒకే ఆత్మగామారి, మానవాళి జీవితంలో జీవిస్తాడు. మానవాళిలోని ఏకాత్మకై జీవిస్తాడు. అన్ని జీవులలోని దైవానికై, లోకసంగ్రహానికై పనిచేస్తాడు. అందరిని వారిస్వధర్మంలోనూ, ధర్మంలోనూ, ఉండడానికి, దైవంవైపుకై వారి పెరుగుదల అన్నిస్థితులలో, అన్నిమార్గాలలో దానిని నిలుపుటకై జీవిస్తాడు. ఎందుకనగా ఇక్కడ అవతారం, ఆయన కృష్ణనామంతో, రూపంతో అభివ్యక్తమైనప్పటికీ, ఈ ఒక్కమానవజన్మపై ప్రత్యేకించి నప్రాముఖ్యత చూపడు. అయితే అది ప్రతినిధిత్వం వహించుదానిపై, ఆదైవం ఎవరిఅవతారాలన్నీ మానవజన్మలో, ఎవరి దైవరూపాలు, నామాలు మానవులచే పూజింపబడుమూర్తులో, ఆపురుషోత్తముని పైననే. ఇక్కడ కృష్ణునిచేప్రకటింపబడిన మార్గం నిజంగా మానవుడు యదార్థజ్ఞానాన్ని, యదార్థముక్తిని చేరు మార్గంగా ప్రకటింపబడినది. అయితే అది అన్నిమార్గాలు కలిసిన, వేరుచేయబడని మార్గము. ఎందుకనగా దైవం తనవిశ్వజనీనత లోనికి అన్ని అవతారాలను, అన్ని ప్రబోధాలను, అన్ని ధర్మాలను కలుపుకొంటాడు.

శ్రీకృష్ణావతారం యొక్క శాశ్వత ప్రభావం

పుడమిపైన పురుషోత్తముడు బుద్ధునిలా, జీససులా అత్యుత్తమ ఆధ్యాత్మిక ప్రబోధకునిగనో, సంరక్షకునిగనో అవతరించవచ్చు. అయితే, సర్వావతార పురుషులకు సంబంధించిన సమస్త సందర్భాలలోనూ, వారు ఇలకరుదెంచిన అవతారకార్యం పరిసమాప్తి కాగానే, వారి సర్వప్రయత్నములూ జాతియొక్క ధార్మిక జీవన భావనల పరిధికే పరిమితమై పోకుండా, ఆ దేశపు సామాజిక మఱియు బాహ్యాజీవన భావనల ప్రాంగణంలోనూ అపారము, అత్యంత శక్తివంతమునైన కీలక పరిణామములకు ద్రోవతీస్తవి. పై రీతిగానే కాక పవిత్రజీవనము, పురుషోత్తమత్త్వము, మరియు తనదైన అరుదైన ప్రత్యేక కార్యాచరణశీలత ముప్పిరిగొన్న మూర్తిగా రాముని వలెనో, కృష్ణుని వలెనో గూడ భువికి దిగి రావచ్చు — ఐతిహాసిక పరంగా పై ఇరువురి వలె అవతారకార్యం బాహ్యామునకు సామాజిక, ధార్మిక, రాజకీయపరంగా ద్యోతకమవుతూ. ఆవిలక్షణశక్తి సమన్విత మైన అవతారముల ఆవిష్కారము బాహ్యామునకేరీతిన గన్పించినను ఆ క్రియాశీలక శక్తి ప్రభావము, ఆ అనంత తేజో పరిభ్రమణ ప్రాబల్యం, మానవాళి హృదయాంతరాళాలలో, జాతి అంతర్జీవన వికాసం పైన, ఆధ్యాత్మిక పునర్వికాస పునరుజ్జీవనలపైన, అనంతంగా అలరారుతుంది అమేయంగా. ఇది ఓ ఆసక్తికరమైన అంశం. విశ్వజనీనము, శక్తివంతమునైన శాశ్వత ప్రభావాన్ని క్రైస్తవ, బౌద్ధ మతములు వారి నైతిక, సామాజిక, మరియు ఆచరణాత్మక దృక్పథముల వలన సంతరించుకొన్నాయి. వారి మతపరమైన, ఆధ్యాత్మికపరమైన విశ్వాసములను త్రోసిరాజన్న వారిపైన సైతం వారి నైతిక దృక్పథం ఎనలేని ప్రభావాన్ని చూపింది. ఆచరణాత్మకమైన క్రియాశీలకమైన సామాజిక నైతిక ప్రమాణ నిర్దేశం వారిలో వాటి పైన విశ్వాసాన్ని పెంచింది. బౌద్ధాన్ని మత ధర్మంగా నిరాకరించి బుద్ధుని ఆధ్యాత్మిక ప్రబోధాలను పెడచెవిన పెట్టినా, హిందూ ధర్మంపైన బౌద్ధుల

సామాజిక, నైతిక దృక్పథముల ప్రభావము నేటికీ ప్రస్ఫుటంగా చెరగని ముద్ర వేసికొన్నది. హిందూ ధర్మ జీవన సరళిలో అవి విడదీయలేనంత దృఢంగా పెనవేసుకొనిపోయినవి. క్రైస్తవ ప్రభావమూ అదే రీతి. ఆధునిక ఐరోపా దేశాలలో పేరుకే క్రైస్తవం. ఆధ్యాత్మిక సత్యాలుగా, సామాజిక నైతిక రంగాలలో మానవత్వం, రాజకీయ రంగంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సర్వ మానవ సౌభ్రాత్రత్వం తమను తాము తర్జుమా చేసుకొన్నవి, పొందికగా జీవన వైవిధ్యంలో వైరంలేని విధంగా అనువదించుకొని, ఆచరణలో అనుసంధించుకొని — విచిత్రమేమంటే, ఈ పరిణామం సాధించినవారు తీవ్రంగా క్రైస్తవ మతాన్ని, ఆధ్యాత్మిక క్రమశిక్షణని నిరసించిన వారే కావటం, మతంగా క్రైస్తవం రూపునుమాపి, సర్వజనహితంగా, సహన సౌశీల్య సౌభ్రాతృత్వాంతర్లీన చైతన్య సంజనిత సహజీవన శైలిగా రూపంతరీకరించటం. ఇక చరిత్ర కందని కాలానికి చెందిన రాముని, కృష్ణుని తత్త్వం. పురాణేతిహాసముల ద్వారా తన్మయ పరిపూర్ణానుభూతిమయ భక్తి గాథల ద్వారా వినిపించే వివరాలు కల్పనాత్మకమైతే కావచ్చు. పోయిందేమీ లేదు — పోయేదీ లేదు. ఆ కల్పనల అంతరంగంలో ఆవిష్కరింపబడిన జీవన సత్యాలు చిన్మయాలు. అనంత కాలానుసరణీయాలు. అవి కాలప్రవాహపు ఒడిదుడుకులలో ఒరిగి పోక సజావుగా రంగు రూపు రుచులు మారిపోక, మానవజాతి అంతరాళాలలో, వారి దివ్యజీవన సరళిలో, వారి అంతశ్చేతనానుగతమై, దివ్యాత్మ రూపంగా దివ్యచైతన్య సన్నిధిగా, అనంతానంద తేజో వలయంగా ఒదిగి పోయినవి ఒద్దికగా. ఇదే ఆ అవతారావిష్కృత నిత్యసత్యతకు ఆ తత్త్వ అమూల్యతకు నిలువుటద్దం పడుతుంది. వినిర్మల చైతన్యమునకు, విశుద్ధ జీవనమునకు సంబంధించినది విమలాద్వైత తత్త్వం. అది నిత్యసత్యం. ఇది లౌకికంగా అవతార లీలలు జరిగే భౌతిక దశలో అభివ్యక్తం కావచ్చు. అయితే అది అంతటికే పరిమితం కాక, సమయానుగతమైన అవతారం సమాప్తి నొందిన తరువాత కూడా సమయాతీతంగా, సర్వకాల సార్వజనీనక

సత్యంగా నిత్య తత్త్వంగా, ఆధ్యాత్మిక అనుభూతిగా, ప్రభావితమైన ఆధ్యాత్మిక సత్యంగా నిలిచి పోవాలి. అలాగే అవతారతత్త్వం ఓ వినూత్న మతధర్మంగా రూపాకృతి గొన్న సందర్భాలలో గూడ ఆ మతం మతంగా క్షీణించినా, అది విరబూసిన దివ్యజీవన పుష్ప సౌరభాలు, దాని ఆపాత మధురము, ఆలోచనామృతములునైన భావ కుసుమముల వెలుగులు, అజరామరంగా జాతి కందించిన బోధనల లోను, స్వభావంలోను నిలిచి ఉండాలి — మార్గదర్శకంగా — అను సరణీయంగా ఆచరణాత్మకమై.

*

ఎవరు అవతార కాలంలో, ఆ దివ్యపురుష జన్మకారణాన్ని, ఆయన కార్యముల అసలురహస్యమును అవగతము చేసుకొని, తన్మయులై తమచైతన్యంలో తాదాత్మ్యమంది ఆఅవతార రూపంలో సంపూర్ణ శరణాగతి బొందెదరో వారు స్వస్వరూప జ్ఞానమునంది పవిత్రులై, సుదృక్కులై, సువిదితులై, సుదర్శనులై, అజ్ఞాన విముక్తులై దృశ్యమాన ప్రకృతినుండి చేతనాత్ములై బంధవిముక్తులై దివ్యాత్మ ఉనికిలోనికి, దివ్యప్రకృతిలోనికి పయనింతురు. గీతాచార్యుని మాటల్లో

జన్మ కర్మచ మే దివ్య మేవం యోవెత్తి తత్త్వతః
త్యక్త్వా దేహం పునర్జన్మనైతి మామేతి సో అర్జున

వీతరాగ భయ క్రోధా మన్మయా మాముపాశ్రితాః
బహవోజ్ఞాన తపసా పూతా మద్భావమాగతః

గీతావాణి విశ్లేషణలో భువిపైకి భగవదవతరణ ఏలనో విశదమవు తుంది. దృశ్యమాన ప్రకృతి నిమ్నము. దివ్యాత్మను సాక్షాత్కారం చేసుకొన్న సాధకుడు తాను దివ్యపురుషుడై ఆ దివ్య చైతన్య ప్రభా విత అతిమానసమును ఆధ్యాత్మిక, అతిమానస పరివర్తనా ఫలిత ములను దివ్యప్రకృతిని నిమ్నప్రకృతిపై పరిఢవిల్ల చేయు ప్రక్రియలో అవతారపురుషుడు మానవునియందు గల దివ్యప్రకృతిని ఎఱుక

జేయును. తద్కార్యమునకు జీవులకు దివ్యకర్మ స్వరూపమును సువి దితము జేయును. ఇది అవతారకార్యము: బంధవిముక్తత అహంకార రాహిత్యము, స్వార్థరాహిత్యము, తానను భావ విముక్తి, విశ్వజనీన దృష్టి యన్నవి దివ్యకర్మలు. అనంత ప్రేమమయుడైన మర్యాద పురుషోత్తముడు అనంత తేజో బలసంపన్నుడై భువిన వెలసి వ్యక్త హంకారములోనికి చొరబడగా, మానవాహంకారము అనంతత లోను, విశాల విశ్వపరిధిలోను తనఉనికిని గోల్పోవును. మానవులు ప్రేమమయునికి సర్వమర్పించుకొని వాని ఉనికితో తమఉనికి నొకటి చేసుకొని తాపత్రయ విముక్తులై, "అయ్యా, నీ జ్ఞానము మా మోహాన్ని నష్టపరచింది, నిత్యసత్యం స్పష్టమయిందని," నిస్సంగులై, నిర్మోహులై నిశ్చల తత్వాంభోధిలో ఓలలాడి సచ్చిదానంద ప్రశాం తతల కొలువు దీరుతారు.

పరిణామ సిద్ధాంతంతో ప్రమేయం లేనిచో అవతార సిద్ధాం తానికి అర్థమే మృగ్యమవుతుంది. యథాతథంగా హిందూధర్మం వివరించే దశావతారక్రమం దానికదిగానే పరిణామ క్రమాన్ని విశదీ కరించే ఓ పిట్టకథ. దుష్టశిష్టరక్షణ ద్వారా ధర్మసంస్థాపనార్థం భగ వంతుడు యుగయుగాలలో భువిపైకరుదెంచే కథా క్రమం మనోజ్ఞ మైన సృష్టి వికాసక్రమం. సృష్టినియంత్రణానుగత ఆమంత్రణం. తొలిగా మత్స్యంగా అవతరించాడు జలచరంగా. ఆ తదుపరి కూర్మావతారమెత్తాడు భూమిపై, నీటిపై నడయాడగల ఉభయ చరంగా. భూదేవినుద్ధరించటానికి ఆ తరువాత ఆదివరాహంగా దిగి వచ్చాడు భువికి చతుష్పాదిజీవిగా. జలచరమై తానుభయచరమై చతు ష్పాదప్రాణియై, మానవ-మృగ సేతువుగా తదనంతరం నరసింగనిగా నాల్గవఅవతారమెత్తాడు. మరుగుజ్జుగా రూపము చెల్వొందుతున్ననూ, గట్టివాడైన పొట్టివానిగా — ఇంతటి వాడంతటివాడై, అంతై అంతంతై మూడడుగులతోనే త్రిభువనాలను ఆక్రమించిన త్రివిక్రమునిగా పంచభూతాత్మకసృష్టిలో ఐదవఅవతారం ఆవిర్భవించింది — అనంతదివ్యచైతన్య సమాహారం దాని అంతరంగంగా. త్రివిక్రమ

విజృంభణానంతరం రజోగుణాతిశయ పరశురామావతారం వికసిం చింది, మర్యాదాపురుషోత్తముడైన రాముని అవతారం అనుసరించింది — సత్వరజోగుణ నిర్గుణ సమైక్యమై, మానవాభ్యున్నతిని బలవత్తర మైన రాజసం నుండి సాత్విక మనస్వి దశకు చేర్చి, తదుపరి అధిమానసిక లోకాతీతపురుషునిగా నిలిపే దిశకు మరల్చటానికి కృష్ణ బుద్ధ కల్క్యావతారములు మూడూ ఆధ్యాత్మిక వికాసంలోని చివరి మూడుదశలకు సజావైన చిత్రీకరణలు. కృష్ణుడు అధిమానస సంభావ్యతకు అంకురార్పణ గావించాడు. బుద్ధుడు పరమనిర్వాణ పథమునకావల చేరాలని ఉవ్విళ్ళూర్చినాడు. కాని, ఆ నిర్వాణము సైతము తిరిగి భువిజేరి పరిణామక్రమమును పరిపూర్ణము గావించు టకు సానుకూల్యము గానందున, ఇంకనూ అభావార్థకమే. వ్యతిరిక్త అసురశక్తులను నిర్మూలించి దైవసామ్రాజ్యమును భువిపైకి గొని దెచ్చుట ద్వారా కల్కి (అతి మానసిక అవతారం — **Supramental manifestation**) ఈ అసంపూర్ణతను సమగ్రముగావించవలెను. దివి నుండి దిగి దివ్యజీవనము భువిపై దీప్తినందుట పరిణామక్రమ పరమార్థము — అవతారతత్త్వ అంతిమ చింతనము — వాని ఏకైక లక్ష్యము. ఈ లక్ష్యసాధనలో సాగిన పురోగమనము అత్యంత ఆశ్చ ర్యకరము, మరియు సుస్పష్టము.

*

అవతార పురుషునిగా కృష్ణుడు తాను జ్ఞానకర్మలను సమై క్యము గావించి తద్వారా విశ్వవికాసక్రమాన్ని, ఆనందప్రేమభక్తి త్రయముల ద్వారా దివ్యాత్మతో అనుసంధితం గావించటానికి ముందుకు నడిపిస్తున్నాడు — విశ్వ రథసారథిగా సృష్టినాటక సూత్రధారిగా.

*

కృష్ణుడానందమయుడు. ఆ సచ్చిదానందమూర్తి, అధిమా నసం ద్వారా పరిణామక్రమం అనంతానందం వైపు పురోగమించ టానికి వెన్నుదట్టి ప్రోత్సాహమిస్తున్నాడు.

మానవ మేధస్సు నంగీకరించి దానిని మహిమాన్వితం చేసే సుమనీస్వితత్త్వ వికాసం రామావతారం కాగా, మానవ మేధో వికాసాన్ని, పరిణామ క్రమంగా మనఃస్వరూపాన్ని, వివిధ పరివర్తనలను, సాధనద్వారా సాధించి రూపాంతీకరించాలన్నది కృష్ణావతారమని కొందరు భావించవచ్చు — భువినున్న మనోచైతన్యాన్ని క్రమంగా అతిమానసస్థితికి చేర్చి దివ్యచైతన్యాన్ని భువికి దింపి ఆధ్యాత్మిక, అతిమానసపరివర్తనల ద్వారా దివ్య జీవనాన్ని ఇలలో సమీకృతం చేయటం. కృష్ణుడు తాను స్వయంగా నేరుగా అధిమానసం నుండి భువికి దిగి వచ్చినందున మానవ మనో, ప్రాణ, హృదయములపై అధిమానస శక్తిని ప్రయోగించి తద్వారా మానవ మనస్సును పరివర్తన గావించి, విముక్తి గలిగించి మానవులను దివ్యస్వరూపులుగా రూపాంతరీకరించాలని భావించాడు.

*

శ్రీకృష్ణుడు సాక్షాత్కారానికి ఇరువైపులైన స్థిర, గమనశీల మాధ్యముల ద్వారా అధిమానససంభావ్యతకు అంకురార్పణనెఱపినాడు. మామూలుగా తరువాతిఅడుగు అతిమానసమే కాని రూపరహితమైన కేవల తత్వం (featureless absolute) కాదు. అధిమానసికతకు శ్రీకారం చుట్టినందువలన పరివర్తితభూతలంపైకి అతిమానసాన్ని అవతరింపజేసే ప్రయత్నాలకు అవకాశం కలిగిందన్నది నిశ్చయం. అందుచేత కల్కి (అతిమానసిక అవతారము) అవతరించి ఈ కార్యాన్ని పూర్తిచేయాలి.

నేను అవతారతత్త్వం మీద నాదృక్పథాన్ని ఆవిష్కరించటం లేదిక్కడ — సాదా సీదా పద్ధతిలో పదిఅవతారాలను ఓ పిట్టకథలా — పరిణామక్రమపు పిట్టకథలా మలచి ఆ కోణం నుంచి సాగే విశ్లేషణనే మీకందిస్తున్నాను.

∴

మానవ మేధస్సు నంగీకరించి దానిని మహిమాన్వితం చేసే సుమనీస్వితత్త్వ వికాసం రామావతారం కాగా, మానవ మేధో వికాసాన్ని, పరిణామ క్రమంగా మనఃస్వరూపాన్ని, వివిధ పరివర్తనలను, సాధనద్వారా సాధించి రూపాంతీకరించాలన్నది కృష్ణావతారమని కొందరు భావించవచ్చు — భువినున్న మనోచైతన్యాన్ని క్రమంగా అతిమానసస్థితికి చేర్చి దివ్యచైతన్యాన్ని భువికి దింపి ఆధ్యాత్మిక, అతిమానసపరివర్తనల ద్వారా దివ్య జీవనాన్ని ఇలలో సమీకృతం చేయటం. కృష్ణుడు తాను స్వయంగా నేరుగా అధిమానసం నుండి భువికి దిగి వచ్చినందున మానవ మనో, ప్రాణ, హృదయములపై అధిమానస శక్తిని ప్రయోగించి తద్వారా మానవ మనస్సును పరివర్తన గావించి, విముక్తి గలిగించి మానవులను దివ్యస్వరూపులుగా రూపాంతరీకరించాలని భావించాడు.

*

శ్రీకృష్ణుడు సాక్షాత్కారానికి ఇరువైపులైన స్థిర, గమనశీల మాధ్యముల ద్వారా అధిమానససంభావ్యతకు అంకురార్పణనెఱపినాడు. మామూలుగా తరువాతిఅడుగు అతిమానసమే కాని రూపరహితమైన కేవల తత్వం (featureless absolute) కాదు. అధిమానసికతకు శ్రీకారం చుట్టినందువలన పరివర్తితభూతలంపైకి అతిమానసాన్ని అవతరింపజేసే ప్రయత్నాలకు అవకాశం కలిగిందన్నది నిశ్చయం. అందుచేత కల్కి (అతిమానసిక అవతారము) అవతరించి ఈ కార్యాన్ని పూర్తిచేయాలి.

నేను అవతారతత్త్వం మీద నాదృక్పథాన్ని ఆవిష్కరించటం లేదిక్కడ — సాదా సీదా పద్ధతిలో పదిఅవతారాలను ఓ పిట్టకథలా — పరిణామక్రమపు పిట్టకథలా మలచి ఆ కోణం నుంచి సాగే విశ్లేషణనే మీకందిస్తున్నాను.

∴

భగవంతుని అవతారముగా నెంచుచున్నాను. క్రీస్తువిషయంలో లాగానే, శ్రీకృష్ణునివిషయంలో చారిత్రక అస్థిత్వాన్ని నేను అంగీక రించుచున్నాను.

శ్రీకృష్ణతత్త్వము ఒక సత్యము. ఒకవేళ శ్రీకృష్ణుడే లేనిచో శ్రీకృష్ణతత్త్వము గూడ ఉండియుండదు. ఆధారం లేని వేదాంతపు టూహాలలో తప్ప వ్యక్తి లేనిచో అతనితత్త్వము కూడ ఉండదు. ఆధ్యాత్మికంగా ఆత్మ యుండవలెనన్న, ఆత్మకు ఆధారంగా జీవి ఉండవలెను. వ్యక్తిత్వమునకు విలువను, సత్యమునూ చేకూర్చుట వ్యక్తికి మాత్రమే సాధ్యము. వ్యక్తినుండి వ్యక్తిత్వము బయలు పడునే గాని, వ్యక్తిత్వము వ్యక్తినేర్పరచదు. శ్రీకృష్ణుడు దివ్యమానవుడు. అతనితో కలసి, అతనిమాటలు విని, అతనిఉనికిని గుర్తించ గలిగి నందున శ్రీకృష్ణుడు దివ్యాంశతో మానవ జన్మధరించెనని తెలియు చున్నది. శ్రీకృష్ణునితత్త్వమును గూర్చి మాట్లాడుటయన్న శ్రీకృష్ణు నికి సంబంధము లేకుండా చెప్పవలెననుట మనస్సుయొక్క పొర పాటు. మనస్సు వేరు చేయలేని విషయములను వేరుచేసి చూచు టయు, రూపరహితస్థితిని రూపంగా భావించుటయు, సంబంధము లేనిదానిని గూర్చి ఊహించుటయే. ఎందుకనగా, మనస్సు వ్యక్తి కంటే గొప్పది, యదార్థమైనది, సహనశీలమైనది అని చేయు విభ జనలు మనస్సుకుపయోగ పడవచ్చునేమోగానీ మనస్సు చేయు విభాగములు సత్యమైనవి గావు. నిజానికి సత్త లేక వ్యక్తి, దాని రూపరాహిత్యస్థితి లేక అస్తిత్వమే వాస్తవము.

చరిత్రలో శ్రీకృష్ణుడుండెననుట సందేహము లేదు. ఛాందో గ్యోపనిషత్తులో మొదటిసారిగా శ్రీకృష్ణునిపేరు కన్పిస్తుంది. దానిలో శ్రీకృష్ణుని గూర్చి తెలిసేదేమంటే ఆధ్యాత్మిక సంప్రదాయంలో బ్రహ్మజ్ఞానిగా గోచరిస్తాడు. ప్రముఖంగా శ్రీకృష్ణుని వ్యక్తిత్వము, కాలపరిస్థితులను బట్టి, దేవకీనందనుడైన కృష్ణుడుగా, తల్లిపేరుతో గుర్తింపబడ్డాడు. అదే ఉపనిషత్తులో విచిత్రవీర్యుని సుతుడైన ధృత రాష్ట్రమహారాజు ప్రస్తావన కూడ కనిపిస్తుంది. సంప్రదాయకంగా

శ్రీకృష్ణ ధృతరాష్ట్రులు మహాభారతంలో ప్రముఖ పాత్రధారులు, సమకాలీనులగుట నిర్వివాదాంశమగుటచే భారతకథలోని చారిత్రక పాత్రలు, సన్నివేశాలు భారతీయుల పాత జ్ఞాపకాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయి. క్రీస్తు పూర్వపు కాలముననే శ్రీకృష్ణార్జునులు మత పరంగా పూజనీయులని మనకందరకు తెలిసినదే. బహుశా దీనికి కారణము భగవద్గీతలోని మతతాత్విక మౌళికాంశములు.

గీతా సంప్రదాయంలో జ్ఞానమును గూర్చిన సంయోజనము, భక్తి కర్మలకు సంబంధించిన మౌళికాంశములుండుట, ఈ మత తాత్వికములకు పునాదులుండుట, దీని ప్రారంభకుడు మానవ జన్మనెత్తిన శ్రీకృష్ణుడగుట, అతడే ప్రవర్తకుడగుట లేదా అతడే ఈ తత్వవిధానమునకు ప్రారంభదశలోనే ముఖ్యగురువు అగుట వలన శ్రీకృష్ణార్జునులు క్రీస్తుపూర్వమే పూజనీయులైరి. గీత తర్వాత కాల మున ప్రత్యేకత సంతరించుకొన్ననూ, హిందువుల భావనాసరళిలో శ్రీకృష్ణునిబోధనలను చారిత్రకముగా శ్రీకృష్ణార్జునుల కురుక్షేత్ర కాలమునాటి సంవాదమును తెలుపుటయే గాక, అంతకు మించినట్టి అవ్యక్తవిషయములను నాటకీయ కల్పనకన్న మిన్నయైనది. మహా భారతమున శ్రీకృష్ణుడు భారతకథలో దేవకీ పుత్రుడగు కృష్ణుడు గానే గాక, అవతారపురుషుడుగా కూడా వర్ణింపబడినాడు. క్రీ. పూ. 5వ శతాబ్దినుండి ఒకటవశతాబ్దికి పూర్వమే భారతదేశపు పురాణ గాథలు కావ్యరూపము నొందిన కాలములో, శ్రీకృష్ణుని అవతార తత్వారాధన ప్రసిద్ధికెక్కినట్లు తెలియుచున్నది. భారతకథలో శ్రీకృష్ణావతారమునకు సంబంధించి ఒక సూచన గూడ గలదు — అవతార పూర్వభాగమయిన బృందావనజీవనము. ఇది పురాణ వర్ణనలతో హిందూధార్మిక బోధనపై మహత్తర ప్రభావం చూపింది. పౌరాణిక వృత్తాంతములకు ఆధారమైన జీవితవిశేషములతో నిండిన శ్రీకృష్ణునిచరిత్ర హరివంశములో గూడ మనకు లభిస్తున్నది.

∴

శ్రీకృష్ణుని వెలుగు

నీలవర్ణం శ్రీకృష్ణుని ప్రత్యేకమైన ప్రముఖవర్ణం, ఆయన అభివ్యక్తం అయినప్పుడు ఆయనచుట్టూ ఉండే రంగు — అందుకే ఆయనను నీలకృష్ణుడంటారు. కాని దాని అర్థం వారిభౌతిక శరీరం నీలంగానో నల్లగానో, ఉన్నదని కాదు.

*

నీలకాంతి అర్థం ఆవర్ణం యొక్క లక్షణం, ఛాయ, స్వభావాలమీద ఆధారపడుతుంది. వెన్నెలవంటి తెల్లనినీలకాంతి శ్రీకృష్ణుని కాంతి అని లేక శ్రీఅరవిందులకాంతి అని భావింపబడుతోంది — లేతనీలం తరచుగా ప్రదీప్తమానసానిది (Illumined mind) — ముదురు నీలం వేరొకటున్నది. ఆది ఊర్ధ్వమానసానిది. ధూమ్రవర్ణం ప్రాణిక శక్తిది.

*

శ్రీకృష్ణునివెలుగులో చాలా రకాలున్నాయి — వివర్ణ వజ్ర నీలం, తులసినీలం, ఘననీలం మొదలైనవి. అది ఏతలముపై అభివ్యక్తమగునో దానిపై ఆధారపడుతుంది.

ఊర్ధ్వమనస్సుది (higher mind) ఒక నీలవర్ణం, ముదురు నీలం మనస్సుకి సంబంధించినది — మనసులో శ్రీకృష్ణునికాంతి.... అయితే నీలవర్ణములన్నీ శ్రీకృష్ణకాంతులు కాదు. వజ్రనీల వర్ణం అధిమానసంలో శ్రీకృష్ణకాంతి — తులసినీలవర్ణం ప్రబుద్ధమానసం (intuitive mind) లోనిది. రాధవర్ణం కూడ నీల వర్ణం.

*

ఊదారంగు దైవకారుణ్యాము, మరియు శ్రీకృష్ణుని అనుగ్రహాము. అది శ్రీకృష్ణుని రక్షణకవచపు వెలుగుకూడా.

∴


శ్రీఅరవిందులకు శ్రీకృష్ణుని దర్శనం•

మీ ధర్మరక్షిణి సభావార్షికోత్సవాలలో నన్ను ప్రసంగించమని కోరినప్పుడు, నేను మీరాసమావేశానికి నిర్ణయించిన ప్రసంగాంశమైన హిందూధర్మాన్ని గురించే ముచ్చటించాలని సంకల్పించాను. కాని, ఈరోజు ఈసభావేదికపైన అడుగిడిన తరువాత నేనా అంశంమీద మాట్లాడగలనా లేదా అన్న సంశయం నాలో అంకురించి విప్పారుతున్నది. నామనోఫలకంమీద, మీతోను యావద్భారత జాతితోను నేను ముచ్చటించవలసిన ఓవిషయం ముమ్మరంగా కదలాడుతున్నది. నేను కారాగారంలో ఉన్నప్పుడు నాఅంతరాళాలలో శ్రీకృష్ణుడు నాతో ముచ్చటసల్పిన విషయమే. దానిని మీ అంతరాంతరాళాలలో ఆవిష్కరించటానికే నేను కారాగారం నుంచి విముక్తుడనయ్యాను.

హడావుడిగా నన్ను బంధించి లాల్‌బజార్ పోలీస్‌స్టేషనుకు పంపుతున్నప్పుడు పరమాత్మమనోగతం అవగతంగాక, కొంతతడవు నా ధైర్యము స్థైర్యము సడలి నావిశ్వాసం బిగువు తప్పినది. ఆకారణంగా తొట్రుపాటుతో నేను "పరమాత్మా! నా దేశం కోసం నాప్రజల కోసం నేను నిర్వహించవలసిన ఓమహత్తర కార్యం ఉందని నేను భావించాను. అంతేకాదు, నాభావన ఆ కార్యం పరిపూర్ణమయ్యేంతవరకూ నాకు మీవెన్నుదన్ను కావాలని ఆకాంక్షించింది. అలా ఆరాటపడసాగింది. మరిప్పుడు జరిగిందేమిటి? ఎందుకిలా నాసంకల్పం భిన్నమయింది? ఇటువంటి ఆరోపణల మీద, నా సంకల్పసిద్ధికి, నీరక్షణకుబదులు నాకీకారాగారవాసమేమిటి?" అని నాహృదయంలో ఆయనను తీవ్రంగా ప్రశ్నించాను. ఆక్రందించాను. ఓ రోజు గడిచింది. మరోరోజూ గడిచింది. —

• ఆలీపూర్ బాంబు కేసులో తమపై మోపిన నేరం ఋజువు కానందున శ్రీఅరవిందులను విడుదల చేయగా, 30 మే 1909 న, ధర్మరక్షిణి సభ ఆధ్వర్యమున వారు చేసిన ప్రసంగములోని భాగము.

మూడోరోజు విశ్వం మీదకు అర్కుని ఆగమనానంతరం "నిలకడగా నిరీక్షించి చూడు" అన్న ఓవాణి నా అంతరంగంనుండి పెల్లుబికింది. అంతట నా చిత్తం శాంతించింది, నిరీక్షించటానికి నిలకడ వహించింది. నన్ను లాల్‌బజారు జైలు నుండి ఆలీపూర్‌జైలుకు తరలించారు. ఓ నెల రోజులపాటు నన్ను ఒంటరిగా నరవాసన కూడ చొరబడని జైలు గదిలో బంధించారు. నేనక్కడహోరాత్రాలు నాహృదయ క్షేత్రంలోని క్షేత్రజ్ఞుని పిలుపుకోసం, నేను నిర్వహించవలసిన పాత్రపై ఆయన ఇచ్చే ఆదేశంకోసం పడిగాపులు కాచాను. ఆ ఏకాంతవాసంలో తొలిఅనుభూతి నాలో తొణికిసలాడింది, మొదటిపాఠం అవగతమయింది. అప్పుడు, ఈ జైలుశిక్షకు ఓనెల లేదా అంతకు కొంచెముందు నాఅంతర్వాణి నన్ను నాకార్యక్రమాల నన్నింటినీ కట్టిపెట్టి, ఏకాంతంలో చూపుల నంతర్ముఖం గావించి పరమాత్మకు దగ్గర కావటానికి ప్రయత్నం సాగించమని పలికిన హితవు స్మృతి పథంలో కదలాడింది. సంకల్పబలం చాలనందువలన నేనా పిలుపును ఆమోదించలేదు. నేను చేస్తున్న పనిమీద నాకెంతో మక్కువ. ఆ అతిశయమైన మక్కువ, నా పెచ్చుమీరిన స్వాభిమానం వలన నేను లేకుంటే నేను సంకల్పించి స్వీకరించి సాగిస్తున్న కార్యం కొనసాగటం కష్టమని, కుంటువడుతుందని, ఇంకా విశ్లేషిస్తే అర్థాంతరంగా ఆగిపోవచ్చునని భావించాను. ఆ ఆలోచనలు నేను చేస్తున్న పనిని అంతరాత్మ ఆదేశానుసారం పరిత్యజించి, ఏకాంతంలో నేను చేయవలసిన పనికోసం పరమాత్మ ఆదేశానికై నాఅంతరంగంలోనికి నాచూపులను సారించటానికి ముందంజ వేయించలేక పోయాయి. అంతేకాదు, ఆయన నాతో "నీవుగా సాహసించి విముక్తి పొందలేని నీ బంధాలను నీకై నేనే ఛేదించాను. ఎందుకంటే నీవు ఇంకా, నీవు చేపట్టి చేస్తున్నపనిని కొనసాగించటం నాకేమాత్రము ఇష్టం లేదు. ఆపని కొనసాగాలని ఎన్నడూ నేను సంకల్పించ లేదు. అది సుతరం నాఅభిమతము కూడా కాదు. నాసంకల్పంలో నీవు, నీవే నిర్వహించవలసిన పని వేరొకటున్నది.



Sri Aurobindo's solitary cell at Alipore Jail, Calcutta.

"My solitary cell was nine feet long and five feet in width; it had no windows, in front stood strong iron bars, this cage was my appointed abode..."

Sri Aurobindo

దానిని నీకు సువిదితం చేసి, నీఅంతట నీవే అవగతం చేసుకొని ఆచరించటానికి వీలుకాని దానినిర్వహణా వివరాలను గూర్చి నీకు తగు శిక్షణ గరపటానికై నేను నిన్నిక్కడికి చేర్చాను" అని నా కృష్ణ జన్మస్థానాగమన ప్రయోజనాన్ని కూడా విదితం చేసినట్లుగా నాకని పించింది. ఆ తరువాత ఆయన నాచేతులలో తన కరకమలాలతో భగవద్గీతను ఉంచారు. ఆయనతేజస్సు, శక్తులు నాలో ప్రవేశించాయి. నన్నావహించిన ఆ తేజోశక్తులు నన్ను గీతాసాధనకు అర్హుడిని గావించాయి. నాకర్తవ్యం, కేవలం వివేకపూర్ణంగా గీతను అధ్యయనం చెయ్యటము, అవగతం చేసుకోవటం మాత్రమే కాదు, గీతా ప్రబోధం ద్వారా శ్రీకృష్ణపరమాత్మ అర్జునుడినుంచి ఏమి ఆశిం చాడో దానిని నేను సాధించాలి; శ్రీకృష్ణుడు, ఆయన ప్రణాళికను స్వీకరించి సేవించే వారందరినుంచి ఏమి కోరుకొంటాడో వాటిని నేను పరిపూర్ణంగా సమీకరించుకోవాలి; పరిపూర్ణంగా ఆరీతిలో మూర్తీభవించి ఆప్రణాళికలో ఆచరణాత్మకంగా ఏకీకృతం కావాలి. అంటే నేను ఆయన కోరుకొనేలా కోరికలవలయానికి, పరస్పర వైషమ్యభావాలకి దూరం కావాలి. ఫలాపేక్ష లేకుండా ఆయన కార్యక్రమాలని నిశ్చలమైనమనస్సుతో అకుంఠితదీక్షతో ఆచరిం చాలి. ఆయన ప్రణాళిక అమలులో కించిత్తయినా స్వార్థభావనలు చోటు చేసుకోనేందుకు ఆస్కారం కలిగించకూడదు. స్వఫలాపేక్షను పూర్తిగా త్యజించి నేను, నాది అన్నభావనకు స్వస్తివాచకం పలికి, తు,చ, తప్పకుండా ఆయనఆదేశాలను పాటిస్తూ ఆయనకార్యక్ర మంలో ఆయనకత్యంత విధేయకమైన విశ్వాసనీయమైన ఉపకర ణంగా రూపొందాలి. మిత్రత్వం-శత్రుత్వం, విజయం-అపజయం, సంపన్నుడు-సామాన్యుడు అన్న ద్వంద్వాలకతీతంగా సమదృష్టితో, సమభావనతో ఏకాగ్రతతో, విచక్షణారాహిత్యంగా ఆయన కార్యాచర ణలో పయనం సాగించాలి. అదేసమయంలో ఆయనపనిలో ఎట్టి నిర్లక్ష్యానికి తావు లేకుండా శ్రద్ధ వహించాలి. నేను చేయవలసిం దేమిటో నాకు తెలియవచ్చిన తరువాత, హిందూధర్మపు అసలైన

ఆత్మ ఏమిటో నాకర్థమయింది. మనం తరచుగా హిందూధర్మమును గూర్చి, సనాతనధర్మమును గూర్చి ప్రస్తావించుకోవటం పరిపాటి. కాని, ఆ ధర్మమంటే నిజంగా ఏమిటో మనలో చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. మిగతా మతధర్మాలన్నీ ప్రముఖంగా విశ్వాసానికి, విశ్వాస ప్రకటనలకి సంబంధించినవి. కాని, సనాతన ధర్మం కేవలం జీవితం మాత్రమే; ఆచరణప్రధానమేగాని విశ్వాస ప్రధానం కాదు. ఇది అనాదిగా ఏకాంతంగా ఈ ద్వీపకల్పంలో, మానవజాతికి ముక్తిని ప్రసాదించటానికి మహోజ్వలంగా పరిఢ విల్లుతున్న ధర్మం. స్వస్వరూప సాక్షాత్కారానికి జీవులను సమాయత్త పరచటమే లక్ష్యంగా సాగుతున్న ధర్మవిపంచిక. ఈ ధర్మాన్ని ప్రసాదించటానికే భారతదేశం మరల ఉద్యమిస్తున్నది. జీవనధర్మ పునరుజ్జీవనమే, భారతావనిహృదయం. ఇతర దేశాలలా, భారతదేశం తానెన్నడూ తనస్వార్థానికో, తాను బలంగా ఉన్నప్పుడు తనకంటే బలహీనులపై తన కబందహస్తాలని సారించి అణగద్రొక్కటానికో ఉద్యమించదు. సతతమూ, తనకు ప్రసాదించబడిన సనాతనధర్మ అనంతజ్యోతిని విశ్వమంతా పరిఢవిల్లజేయటానికే భారతదేశం నడుము కట్టుకొన్నది. మానవ జాతి సర్వస్వసంక్షేమమే గాని, ఒంటరిగా తన దేశపురోగమనమే అని ఏనాడూ భారతావనిభావన కాదు. దానిమనుగడ ఎళ్ళవేళలా విశ్వశ్రేయస్సే. నిశ్శ్రేయస పదంలోనికి మానవజాతిని పురోగమింప జేయటమే దాని ఉచ్ఛ్వాస నిశ్వాసలు. ఆమె తనహృదయవీణా మేళనాన్ని ప్రవిమలంగా పరమ శ్రేష్టంగా సాగించవలసింది తన స్వార్థానికి కాదు. సమిష్టి విశ్వ ప్రయోజనానికే.

అందుచేత నాభవిష్యత్కార్యాచరణకు వీలుగా, ఆయన వెంటనే నాకు ప్రసాదించిన వెసులుబాటును మీతో ముచ్చటిస్తాను. హిందూ ధర్మ మౌళిక స్వరూపస్వభావాలను నాకు బోధపడేలా విడమరచి విశదీకరించిన అనంతరం ఆయన నాజైలు అధికారుల హృదయాలలో పరివర్తన కలిగించారు. వారు నా కారాగారాధిపతు

లైన ఆంగ్లేయ అధికారులతో "ఆయన కారాగారంలో చాలా బాధ పడుతున్నాడు. ఒంటరిగా నిరంతరమూ ఆ ఇరుకు గదిలోనే ఉంచటం వలన తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నాడు. అందుచేత ప్రతిఉదయము, సాయంత్రము ప్రతిపర్యాయము ఓ అరగంట పాటు ఆయనను జైలు వెలుపల అటూ, ఇటూ పచారు చేయటానికి అను మతించి ఏర్పాట్లు గావించండి" అని విన్నవించుకొన్నారు. ఆంగ్లేయ అధికారులు అందుకు అంగీకరించి తగు ఏర్పాట్లు గావించినారు. నేను జైలుగది బయట నడుస్తున్న సమయంలో మరల ఒకసారి ఆయనశక్తి నాలో ప్రవేశించింది. ఆయన అమేయతేజస్సు నాహృద యంలో పరిఢవిల్లింది. మనుషులకు దూరంగా ఒంటరిగా నన్ను బంధించిన ఆకారాగారం వైపు నాచూపులను సారించాను. అప్పుడర్థ మయింది, నన్ను ఇంతకాలం బంధించింది ఎత్తైన ఆకారాగార కుడ్య ములు గావని, నన్ను వాసుదేవచైతన్యదీప్తులే చుట్టిముట్టి ఉన్నవనీ; నేను జైలుగదికి ముందున్న ఏ తరుశాఖల ఛాయలలో తిరుగాడానో ఆతరువు, తరువు కాదని, అది ఈఅనంత విశ్వకల్పతరువైన వాసు దేవుడేనని; నేను చూచింది ఆ చెట్టు క్రింద నిలిచి నాశిరస్సుపై తన అభయహస్తాన్ని విస్తరిస్తున్న ఆవిశ్వ చైతన్యస్వరూపమునేయనీ. నాచూపులను నాజైలు గది తలుపుకున్న ఊచలవైపు సారించాను. ఆతలుపుకు విధేయంగా ఉన్న ఆ ఊచలలో, కన్నయ్యే మరల ప్రత్యక్షమయ్యాడు. ఆగది ముందు నిలిచి కాపలా కాస్తున్నది, ఆ గదిలో ఉన్న నాకు రక్షణ కల్పిస్తున్నది కూడా నారాయణుడే. విశ్ర మించటానికి నాకిచ్చిన ముతక దుప్పట్లపై నేను మేను వ్రాల్చి నప్పుడు నన్ను ఆప్యాయంగా నిమురుతున్న హస్తాలు ఆ వాసుదేవు నివే. ఆయన నాకు సఖుడు, నేనాయన ప్రేయసిని. ఇదే భావన, ఏకైక భావన. ఇది ఆయన నాకు ప్రసాదించిన జ్ఞాన చక్షువులు. నాపై నెఱపిన తొలి ప్రయోగం. ఆ దిశలో నా తొలి అనుభూతి. నేను జైలులో ఉన్న దొంగల, దోపిడి దారుల, మోసగాళ్ళ మరియు హంతకుల వైపు నా దృక్కులు సారించాను. నేను అవలోకించే

కొలదీ నా చూపులలో వాసుదేవుడే కదలాడుతున్నాడు. వారందరి లోనూ నారాయణుడే నడయాడుతున్నాడు. నా చూపుల నిండుగా వాసుదేవుడే; నా చుట్టూరా వాసుదేవ చైతన్యమే. ఆ అజ్ఞానావృత జీవులలో, దుర్వ్యసనలోలురలో, నాకు నారాయణుడే దర్శన మిచ్చాడు. వారిలో కొందరిని నేను చూచినప్పుడు వారిలోని ఆర్ద్రత, అపార కరుణాభావం, సానుభూతితత్త్వం, తీవ్రమైన అననుకూల పరిస్థితులనధిగమించి విజయం సాధించి నిలిచిన మానవత్వం నన్ను సిగ్గుపడేలా చేసాయి. నేను ప్రత్యేకంగా, ఆ నేరస్తుల మధ్య వర్గపరంగా మేమే శ్రేష్టులమని భావించేవారు తక్కువజాతి వానిగా చూచే ఓవ్యక్తిని చూచాను. అతనిపై దోపిడిదారుడన్న అభియోగం మోపి, పదేళ్ళ కఠినకారాగార శిక్ష విధించారు. అతడు నాదేశపు రైతు. ఆగ్రామవాసికి, ఆఅన్నదాతకు అక్షరజ్ఞానం లేదు. అ, ఆ, లు వ్రాయటానికి చదవటానికి రాని అతని వదనంలో ఋషితత్త్వం నర్తిస్తున్నది. మరల ఒకసారి పరమాత్మ నన్నువలోకించి, నాతో "నా కార్యక్రమాన్ని అమలు పరచటానికి నేను పంపిన మనుమల మధ్య నీవు నిలిచి, పరికించి, పరిశీలించి, సముద్ధరించు. నేను కోరు కుంటున్న జాతి పురోభివృద్ధి అది. నా పునరుజ్జీవన కార్యక్రమ ఆత్మ అది. నాప్రణాళికా స్వభావమది. ఆసంకల్పాన్ని నీవు కార్య రూపం ధరింప జేయాలి. నేను వారికి కలుగజేయదలచుకున్న విము క్తికి, తద్వారా సాధించదలచుకొన్న నవదివ్యజీవన విధానంలో నీఆచరణ సంవిలీనం కావాలి" అన్నారు.

దిగువ న్యాయస్థానంలో విచారణ ప్రారంభించి మమ్మల్ని న్యాయాధికారి ముందుకు తీసుకొని వస్తున్నప్పుడు ఈ పరిజ్ఞానమే నన్ను వెన్నంటింది. ఈ అంతర్దృష్టియే నాతో కలిసి నడిచింది. ఆయన నాతో "నిన్ను జైలులో బంధించినప్పుడు, నాకు రక్షణ ఎక్కడ? ఎక్కడ?" అని నన్ను బిగ్గరగా తీవ్రంగా ప్రశ్నించావు కదా! మరిప్పుడొకసారి న్యాయపాలనాధికారి (Magistrate) వైపు నీ చూపులు సారించు, నీపై నేరం మోపి చర్యకుపక్రమిస్తున్న అధికార

బృందాన్ని అవలోకించు" అన్నారు. దృష్టిని అటువైపు త్రిప్పాను. అక్కడ న్యాయపాలనాధికారి లేడు. ఆ స్థానంలో వాసుదేవుడు ఆసీనుడై ఉన్నాడు. నారాయణతత్వం చిద్విలాసంగా ప్రకాశిస్తున్నది. ఇటువైపు, అభియోగం మోపి విచారణ నెరపుతున్న బృందమూ నాకంటబడ లేదు. అక్కడా కన్నయ్యే కూర్చొని ఉన్నాడు. నా ప్రియుడు, నా ప్రాణసఖుడు, నాసర్వస్వం తానేయైన వాసుదేవుడు చిఱునవ్వులు రువ్వుతూ "ఇంకా భయపడుతున్నావా?" అని ప్రశ్నించి" అందరిలోనూ నేనే ఉన్నాను. వారి చర్యలను మాటలను అన్నింటినీ ఉపేక్ష చేయువాడను నేనే. నీమీద మోపబడిన అబియోగాన్ని నాకు వదలివేయుము. భయపడకుము. నాఅభయహస్తము నీపైనేయున్నది. ఈ అభియోగముతో నీకెట్టి సంబంధమూ లేదు. నేను నిన్ను ఇక్కడకు రప్పించినది ఆఅభియోగముపై విచారణకు కాదు. అసలువిషయము వేరేఒకటి ఉన్నది. అసలీ వ్యాజ్యమంతా నాకార్యక్రమ నిమిత్తమే గాని అన్యప్రమేయ ప్రస్తావన ఇందు మరియేమియును లేదు" అన్నారాయన. తరువాత పై న్యాయస్థానంలో (sessions court) నాపైని అభియోగములపై విచారణ ప్రారంభం కాగానే, నా తరఫు న్యాయవాదికి అందజేయటానికి నాకు వ్యతిరేకంగా వచ్చిన సాక్ష్యాలలోని న్యాయసమ్మతం కాని విషయాలను గూర్చిన ప్రతిపక్ష సాక్షులను అడుగవలసిన సూక్ష్మమైన ప్రశ్నలకు సంబంధించిన సమాచారాన్ని సూచనలను వ్రాసుకోవటం ప్రారంభించాను. అప్పుడు నేను ముందుగా ఊహించని విధంగా కొన్ని పరిస్థితులు ఏర్పడ్డవి. నాతరఫున వాదించటానికి చేసిన న్యాయపరమైన ఏర్పట్లలో అనూహ్యమైన మార్పులు జరిగాయి. మొదట అనుకొన్న న్యాయవాదికి మారుగా వేరొక న్యాయవాది న్యాయస్థానంలో నా పక్షాన వాదించటానికి నిలిచారు. అతడు అనుకోకుండా ప్రత్యక్షమయ్యాడు. అతడు నాకు మిత్రుడే, కాని అతని ఆగమనసమాచారం నాకు తెలియదు. అన్యాఆలోచనల నన్నింటినీ కట్టిపెట్టి, తనఇతర న్యాయవ్యవహారాలనన్నింటికీ స్వస్తివాచకం

పలికి, నెలలతరబడి రోజు తరువాత రోజు అర్థరాత్రివరకు, నిద్రాహారాలు లెక్కగొనక, తనఆరోగ్యాన్ని సైతం సరకుచేయక, నాపై మోపబడిన అభియోగాలనుండి నన్ను విముక్తుడిని గావించటానికి శ్రమించిన శ్రీయుత చిత్తరంజన్ దాస్ పేరు మీఅందరికీ తెలుసు. నేను ఆయనను చూడగానే సంతృప్తి పడ్డాను, కాని ఇంకా ఆయనకు కొన్ని ఆదేశాలు వ్రాసి ఇవ్వటం అవసరమని నేను భావించాను. అప్పుడు నా నుండి ఆ ఆలోచనలన్నీ మరుగున పడి, "నీ కాళ్ళను చుట్టు ముట్టిన ఉచ్చులనుండి నీకు విముక్తిని ప్రసాదించగల వాడితడే. నీకాగితాలనన్నింటినీ అవతల పెట్టు. అతనికి ఆదేశాలందించవలసినది నీవు కాదు. నేను అతన్ని ఆదేశిస్తాను" అన్న సందేశం నాఅంతరంగం నుండి నేనందుకున్నాను. అప్పటినుండి నా న్యాయవాదితో నా దావాను గురించి నేనుగా ఒక్క మాటయినా మాట్లాడ లేదు. ఒక్క సలహానైనా ఇవ్వలేదు. ఎప్పుడైనా నన్నేమైనా ప్రశ్నించినా నాసమాధానం దావాకెట్టి ప్రయోజనాన్ని సమకూర్చదని నేను నిరంతరంగా తెలుసుకొన్నాను. అందుకని ఆవ్యవహారమంతా అతనికే వదలివేసాను. ఆయనకూడా పరిపూర్ణంగా ఆ వ్యవహారాన్నంతా తన భుజస్కంధాల పైన వేసుకొన్నాడు — అంతిమఫలితం కూడా మీకు విదితమే. ఆ సమయంలో నా పట్ల పరమాత్మ సంకల్పమేమిటో నాకు విదితమే. ఎందుకంటే మాటి మాటికి ఆయన నాఅంతరంగంలో నినదిస్తున్న సందేశం నాకు వినపడుతూనే ఉన్నది. మరలమరల ఆయన స్వరం హృదయ కుహరం నుండి "నేను మార్గ నిర్దేశం చేస్తున్నాను. అందుచేత నీవు చింతించ వలదు. నేను నిన్ను జైలుకెందుకు రప్పించానో ఆ పనిపైనే నీదృష్టినంతా మరల్చు. నీవు జైలు నుంచి విడుదలయిన తరువాత నీవెప్పుడూ భయపడనక్కరలేదని, నీవెప్పుడూ సంశయించపనిలేదని గుర్తుంచుకో. ఇదంతా చేస్తున్నది నేనని, నేను మాత్రమేనని, నీవు కాని మరెవ్వరు కాని కాదని గుర్తుంచుకో. అందుచేత ఎటువంటి మబ్బులు చుట్టుముట్టినా, ఎట్టి ఆపదలు వెన్నంటినా, ఏ విధమైన

దుఃఖములు సంభవించినా, ఎటువంటి కష్టము లెదురైనా, ఎటువంటి అసాధ్యమైన పరిస్థితులు ఎదుట నిలిచినా, అసాధ్యమన్నదేదీ లేదు, ఏదీ కష్టం కాదు (నేను జాతి యందంతటా, దాని పురోగమనం లోనూ, ఉన్నాను. మఱియు నేను వాసుదేవుడను, నారాయణుడను. అంతేకాదు. నేను సంకల్పించినదే సిద్ధించును. ఇతరములు ఫలించవు) నేను దేనిని తీసుకొని రాదలచానో దానిని ఏ మానవ శక్తీ ఆపలేదు అని వాక్రుచ్చటం ఎల్లవేళలా వింటూనే ఉన్నాను.

నడిమి సమయంలో ఆయన నాకు ఏకాంతం నుండి విడుదల కల్పించి, నాతో పాటుగా నిందారోపణలకు గురియైన వారి మధ్యకు నన్ను తరలించాడు. మీరీ రోజు నా స్వార్థ త్యాగం గురించి మఱియు నాదేశభక్తిని గురించి చాలా చాలా మాట్లాడారు. నేను జైలునుంచి విడుదలయినప్పటినుంచి నన్ను గురించిన ఇట్టి తరహా ఉపన్యాసాలు నా చెవినబడుతూనే ఉన్నవి. అవి నన్ను కలవర పెడుతున్నవి, కొంతమేరకు బాధను మిగుల్చుతున్నవి. ఎందుకంటే నా బలహీనతలు నాకెఱుకయే. నేను నాస్వయంకృతాపరాధములకు, స్వధర్మత్యాగములకు ఓఎరను. అంతకుముందవి నా కంటబడక పోలేదు. కాని, ఏకాంతంలో అవి అన్నీ ఏకబిగిన విజృంభించి నాపై దాడి చేసినప్పుడు వాటిప్రభావం నన్ను పూర్తిగా మెలిపెట్టినది. నేను, ఏదో ఒక మహత్తరశక్తి నాలో ప్రవేశించినప్పుడు మాత్రమే బలవంతుడనని, కానప్పుడు నేను నేనుగా బలహీనతలన్నీ కలగలసిన ఓ ముద్దనని, అంతేకాకుండా నేను ఓ అసంపూర్ణమైన, దుష్టభూయిష్టమైన ఉపకరణమునని, నాకప్పుడు విశదమయింది. ఆ సమయానికి నేను ఈ యువకుల మధ్య ఉన్నాను. వారిని కలయజూసాను. వారిలో చాలామందిలో నిగూఢంగా ఉన్న బలోపేతమైన ధైర్యసాహసాలను, ప్రకటితం కావాలన్న తపన లేని సంయమనశక్తిని నా చూపులు వెలికి తీసాయి. వారితో పోల్చుకుంటే నేను శూన్యం. నావ్యక్తిత్వం ఏమంత ప్రాముఖ్యం లేనిది. అందులో ఒకరిద్దరు, పరికించగా నాకంటే శక్తిశీలాలలో మిన్నయైన

వారు, ఇంకా చాలామంది అలాంటివారే — నేను గర్వపడేంత అవగాహన శక్తితో పరిఢవిల్లుతున్నారు. ఆ అవగాహనా శక్తి వికాసమే నాఆకాంక్ష, నాకు తృప్తిని కలిగించే అంశం. నాసంతుష్ట హృదయంతో పరమాత్మ "నా ఆదేశానుసారంగా ఆవిర్భవించనున్న శక్తివంతమైన నవజీవనస్రవంతి ఈ యువతరం. నీకంటే వారు మిన్నయైన వారు. అందుచేత నీకిక భయమేల? నీవు ఓరగా నిలిచినా, గాఢ సుషుప్తిలో ఉన్నా, పని కొనసాగుతూనే ఉంటుంది నిలకడగా. రేపటిరోజు నిన్ను ప్రక్కకు నెట్టివైచినా ఈయువకులు నీవు చేపట్టిన పనిని చేపట్టి, నీవు ఎన్నడూ చేయనంత పటిష్టంగా కొనసాగించటానికి సిద్ధంగా ఉన్నారిక్కడ. ఈ జాతి ఔన్నత్యానికి దోహదపడే సందేశాన్ని ఈజాతికి అందించగలిగిన శక్తిని మాత్రమే నీవు నా నుండి అందుకొన్నావు" అన్నారు. ఇదీ ఆయన నాకు విశదపరచిన తదుపరివిషయం.

అనూహ్యంగా వెనువెంటనే ఒంటరిగది ఏకాంతవాసం నుండి నన్ను తరలించడం తటస్థించింది. ఆ సమయంలో అక్కడ నాకేమి జరిగిందో విశదీకరించాలన్న ప్రేరణ నాలో జనించటం లేదు. ఒక్కటి, ఒక్కటి మాత్రమే చెపుతాను. ఆ తరువాత అనునిత్యం వరుసగా ఒకటితరువాత ఒకటిగా ఎన్నో అద్భుతాలను నాకు ఆయన చూపించారు. ఆ అద్భుత అనుభూతుల అవలోకనం, అవగాహన, ఆపరంధాముని విశ్వరూపసందర్శనమే. ఆ విశ్వవిభుని విభూతుల విలాసమే.

∴


శ్రీకృష్ణుడు — శ్రీఅరవిందులు

నా స్వంత ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని, శ్రీకృష్ణుని ఔన్న త్యాన్ని పోల్చుతూ, నేను వాదించాలని మీరాశించకూడదు. అరవిం దోయిజం, వైష్ణవిజం అన్న రెండు వైరుధ్యసిద్ధాంతాలు ఒకదాని కొకటి తమదైవం యొక్క ఔన్నత్యాన్ని గూర్చి పోటీపడుతున్న మతాలుగా నున్నప్పుడే ఈప్రశ్న సంగతమవుతుంది. అలాంటిదేమీ లేదు. నేను ఏకృష్ణుని ఉద్దేశించి ఆక్షేపణ చెయ్యాలి? — శ్రీ భగవద్గీతలోని సర్వాతిశయుడు, దేవదేవుడు, పరమాత్మ, పరబ్రహ్మ, పురుషోత్తముడు, విశ్వసృష్టికర్త, విశ్వాధిపతి, అయిన శ్రీకృష్ణుని గురించా? లేక తానేసర్వమూ అయిన వాసుదేవుడు, ప్రాణికోటి అందరి హృదయాలలో దాగియున్న సర్వవ్యాపి; బృందావనము, ద్వారక, కురుక్షేత్రములలో అవతరించి, నాయోగ సాధనకు, మార్గ దర్శకుడై, నేను గ్రహించి తాదాత్మ్యం పొందిన శ్రీకృష్ణునిగూర్చా? ఇవన్నీ నాకు ఒక తత్వశాస్త్ర సంబంధమైన, లేక మానసికమైన విషయాలు మాత్రమే కావు. రోజూ, గంటగంటకూ గ్రహింపబడే సన్నిహితమైన నా చైతన్యమునకు మూలపదార్థాలే. అలాంటప్పుడు, నేను ఈవివాదంలో ఏకోణం నుంచి న్యాయ నిర్ణయం చెయ్యగలను?

ఒకానొక వ్యక్తి — ఎక్స్ అనుకుందాము — ఔన్నత్యంలో నేను ఉత్కృష్టుడననుకుంటాడు. నీవుమటుకు శ్రీకృష్ణుని కంటే గొప్పవాడు మరెవ్వరూ లేరని భావిస్తావు; కాబట్టి ప్రతివ్యక్తీ తన భావాలను లేక అనుభూతిని, తానుంచుకోవడానికి — అది తప్పైనా, లేక ఒప్పైనా — అర్హత కలిగి యున్నాడు. ఈ వాదమింత టితో ఆపవచ్చును.

*

నీవు శ్రీకృష్ణునివైపు మొగ్గు చూపడం ఒకఆటంకం కాదని, నేనిదివరకే చెప్పినట్లు జ్ఞప్తియందున్నది. ఏమైనప్పటికీ, ప్రశ్నకు జవాబుగా నిస్సంశయంగా నేనీవిషయం నొక్కి వక్కాణిస్తున్నాను.



Sri Aurobindo – 1950

నాస్వంత సాధనలో సైతము ఆయన నిర్వహించిన విస్తారమైన, నిజానికి అతిముఖ్యమైన పాత్రని పరిగణలోనికి తీసుకుంటే, మీసాధనలో మాత్రం ఆయన నిర్వహిస్తున్న పాత్ర, ఆక్షేపణీయమని చెప్పడం విడ్డూరంగా ఉంటుంది. సంకుచితమతవాదం (Sectarianism) ఒక మూర్ఖపు పట్టుదల. మత కర్మలకు సంబంధించిన ఒక ఆచారము మాత్రమే. అది ఒక ఆధ్యాత్మికఅనుభవము కాదు. అయితే శ్రీకృష్ణునిపై ఉంచే ఏకాగ్రత, తన ఇష్టదైవానికి ఆత్మార్పణమే అవుతుంది. నీవు కృష్ణుని సమీపించిన యెడల, దైవాన్ని సమీపించినట్లే. నీవు వారికి ఆత్మార్పణ చేసుకోగలిగితే, నాకు కూడా ఆత్మార్పణ చేసినట్లే. నీవు తాదాత్మ్యం చెందడానికి, బహుశా, భౌతికమైన అంశాలమీదనే, బుద్ధిపూర్వకంగా కానీ, అబుద్ధిపూర్వకంగా కానీ, అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఉండవచ్చు.

*

మీలో (శ్రీకృష్ణునిపై భక్తి లేక మాత దైవాంశ సంభూత, అన్న ఆలోచనల) ఘర్షణ అనవసరము. ఎందుకంటే, ఈ రెండు విషయాలు ఒక్కటే. అవి సంపూర్ణంగా ఒకటిగా ఉండవచ్చు. మిమ్మలను శ్రీమాతదగ్గరికి చేర్చింది ఆయనే కావున, ఆమెను ఆరాధించడంవలననే ఆయనను మీరు సాక్షాత్కరింప చేసుకోవచ్చు. ఆభగవంతుడు ఈఆశ్రమంలోనే ఉన్నాడు. మనము అతని కార్య కలాపాలనే, ఇక్కడ కొనసాగిస్తున్నాము.

*

స్థిరము, చరములయిన ఉభయస్థాయిలతో కూడిన అధి మానసావిష్కారాన్ని శ్రీకృష్ణుడు వీలుజేసాడు. బుద్ధుడు, ఆయన తర్వాత వేరొకమార్గంలో శంకరుడు చేసినట్లు, పరమాత్మలో నిర్వాణానికై మనస్సునుండి దూసుకుపోవాలని ప్రయత్నించాడు. వారిద్దరు నామరూపరహితుడగు పరమాత్మను చేరుటకు తక్కిన దశలను దాటివేయుటకు ప్రయత్నించారు. దానికి బదులుగా శ్రీకృష్ణుడు పరిణామపు మామూలుమార్గంలో నడిపించాడు. ఇకపైగలస్థాయి

రూపరహితమైన పరమాత్మ కాదు. అది అతిమానసం. ఈ కార్యాన్ని చివరిఅవతారమగు కల్కి* (అతిమానస అవతరణ Supramental manifestation) నిర్వహించాల్సివుంటుంది.

∴

ఒక భక్తురాలి అనుభూతి

1928వ సంవత్సరము నుండి, ఆశ్రమ నివాసియైన సహానా దేవి "శ్రీ మాతారవిందుల పాదాలచెంత" అన్న తన ప్రచురణలో తెలిపిన పవిత్రానుభవంతో ఈ ప్రత్యేకసంచికను ముగిస్తున్నాము.

నాబాల్యంనుండీ, భగవంతుడు దయగలవాడనీ, అతడు దయార్ద్రగుణ అవతారమేననీ, వింటూ ఉండినాను. నేను పాండిచ్చేరికి వచ్చినప్పుడు మాతారవిందుల కృపతో కల్గిన స్పర్శవల్ల, నేరుగా ఆజ్ఞానం కల్గింది. దాదాపు 56 సంవత్సరముల నాసుదీర్ఘ ఆశ్రమ జీవితంలో లెక్కకుమిక్కిలియైన అనుభవాలను నాపై కురిపించారు. అవన్నీ అందరితో పంచుకోవడానికి వీలుకాదు. అయితే, ఒకే ఒక అనుభవాన్ని గూర్చి తెలియజేసి, ఈ నాజ్ఞాపకాల పెట్టెను మూసి వేస్తాను.

ఇక్కడికి నేనరుదెంచిన కొన్నినెలలకే నాకొకరకమైన వ్యాకులత కలగడం ప్రారంభమయింది. ఎందుకంటే, శ్రీకృష్ణ నామం వల్లగానీ, మునుపటివలే కృష్ణగానం చెయ్యడం సహితము వీలుగాక, నాలో ఏస్పందన, స్ఫూర్తి కలుగకపోవడాన్ని గుర్తించాను. ప్రేమ, భక్తి, కన్నీరు, హృదయాన్ని, మనసునూ ఉల్లాసపరిచే అనుభూతి, మెల్లమెల్లగా తగ్గుతూ వచ్చినది. వాటిస్థానంలో, శ్రీమాత

---

* ...చివరి అవతారమైన కల్కి శ్రీకృష్ణుడు ప్రారంభించిన కార్యమునే నిర్వహిస్తాడు" (Essays on the Gita. p. 157)

శ్రీఅరవిందుల చుట్టూ మానసికోద్రేకాలు, లోతునుండీ ఘనీభవిస్తూ వచ్చినవి. వారినిగూర్చి గానం చేస్తూ ఉండినపుడు నాఅంతరంగపు ద్వారాలన్నీ తెరచుకొన్నట్లు అనుభూతిని పొందితిని. అంతరాత్మ సర్వమూ వెలుపలికి వచ్చినట్లు, వివరింపనలవిగాని, అనుభూతిని అనుభవించేదాన్ని. శ్రీకృష్ణునిగూర్చి గానము చేస్తున్న భజనలు, పదావళికీర్తనలు పాడినప్పటి తీవ్రత లేనట్టే, తగ్గుముఖం పట్టి యుండినది. ఈమార్పు కొంతకాలం అంతరంగ ఘర్షణను అనుభవింపజేసింది. "వారందరూ దైవస్వరూపులే, కాకపోతే రూపములోనూ, నామములోనూ, దృక్పథంలోనూ వేరైన వారు" అని తలచే దానిని. అట్లయినపుడు ఒకరినిగురించి తీవ్రమైనస్పందన, మరియొకరిని గురించి స్పందనలేమి ఎందుకుండ వలెను? అది ఎందుకు తరగి పోవాలి? ఈఆలోచన నన్ను చాలాకాలము వఱకూ పీడించుచుండెడిది. ఆతర్వాత నేను ధ్యానం చేయునపుడు నాకొక దివ్యమైన అనుభవం, నా ఊహాలకతీతంగా కలిగింది. అదినా సర్వసందేహాలను, సమస్యలను తీర్చింది. ఆనాఅనుభవాన్ని వివరించవలసిన పని లేదు.

నాఅనుభవము అద్భుతమైనది, అనిర్వచనీయమైనదీ అని మాత్రమే చెప్పవలెను. నాకు శ్రీకృష్ణుని దర్శనమైంది. నీలిరంగు కాంతితో నాముందు ఒక ప్రకాశవంతమైన ప్రతిమ క్షణికజ్యోతియై కనబడింది. తక్షణమే, అతని పాదాలకు నిమీలిత నేత్రినై సాష్టాంగ ప్రణామము చేసితిని. ముకుళించిన నా రెండు చేతులు చాచి, "ఓ ప్రభూ. నా ప్రియమైన భగవంతుడా" అన్న పలుకులతో ఒక తియ్యనైన, సుందరమైన, ఏదో తెలియని అనుభూతి కలిగినది. అమితానంద కడలిలో దూకినట్లు, "ఏమి అన్యోన్యత, ఏమి అన్యోన్యత, విశ్వంలో కెల్లా నా స్వంతమంటూ ఇంకొకరు లేరు," అనిపించింది. ఇంత కంటే, 'ఏకత్వము', 'స్వంతమూ' అన్న అనుభూతులనుగూర్చి చెప్పడం వీలుకాదు. ఆ అనుభూతి ప్రాపంచిక, ప్రకృతి శక్తుల మిళితమై నా స్వంతమన్న అనుభూతిని కల్గించే పదార్థాలకు భిన్నమై

యుండినది. ఈ ప్రకృతిశక్తులకు ఇక్కడ ఉనికి లేదు. పరమాత్మ డొక్కడే మనకు అతిదగ్గరై, ఈ అనుభూతిని కలుగజేస్తూ, మనమనసులలో హత్తుకొని పోవునట్లు చేస్తాడు. అవి పూర్తిగా ఇంకొక అంతస్తుకు (పద్ధతికి,) ఇంకొక ప్రపంచానికి చెందినవి, దివ్యమైనవి, స్పర్శతో కూడిన అసాధారణ స్వర్గభావనతో నిండినవి. అనిర్వచనీయమైన ఆభావన, ఈఆశీర్వచనములను ప్రసాదిస్తూ, నన్ను తలమునకలు చేయుచూ, అదృశ్యమయ్యెను. అదొక నిరంతరమైన క్రొత్తచైతన్యమునకు పిలుపుగా, భవిష్యత్తులో, శ్రీఅరవిందుల అతిమానస అభివ్యక్తతకు శుభోదయమన్నట్లుగా. "ఈ నిరుత్సాహమెందుకు? నేను శ్రీఅరవిందులతో ఏకమైయున్నాను" శ్రీఅరవిందులకు సర్వమూ నేను వ్రాస్తూ ఇలా ప్రశ్నించాను. "అనర్హురాలనైన ఒక సాధారణ సాధికనైన నేను, ఈ అనుభవాన్ని ఎలా స్వీకరించను?" అని. ఇందుకు శ్రీఅరవిందులిలా జవాబిచ్చారు. "శ్రీకృష్ణుడు తప్ప మరెవరు నాలో ఐక్యం కాగలరు?"

∴

మానవుడు తనలోను, జగత్తులోను కూడా దర్శించ గలిగే దైవమే శ్రీకృష్ణుడు.

*

శ్రీకృష్ణుడు భూలోకము లోకి స్వేచ్ఛను, ఆనందమును తీసుకొని వచ్చుటకై అరుదెంచినాడు. ప్రకృతికి, రాగద్వేషాలకి లోబడియున్న మానవమాత్రులకు భగవంతునియందు శరణు జొచ్చిన యడల బంధవిముక్తి కలుగునని బోధించుటకై అరుదెంచిన దైవము.

శ్రీమాత

అవతార పురుషుని మానవరూపము అంతరంగిక దైవము యొక్క ఒక చిహ్నము. దేహధారణము వలన కలిగే మరో ప్రయోజనమేమనగా మానవమాత్రులు కూడా అభివృద్ధి పొంది ఆ అవతారముతో ఐక్యభావమునొందుటకు, వశీభూతమగుటకు సాధ్యమగును. దైవము క్రీస్తు, శ్రీకృష్ణుడు, బుద్ధుడుగా అవతరించుటలోని అసలుసత్యము కూడా అదేవిధముగా మానవాళి యొక్క అంతరంగికములో దైవమునభివ్యక్త పరచుట

శ్రీఅరవిందులు

శ్రీఅరవిందసొసైటీ, పాండిచేరి - 605002,
వారిచే ప్రచురించబడుచున్న తెలుగు మాసపత్రిక.

సంవత్సరచందా రు 60/-. విడిపత్రిక రు 10/-.

సంపాదకులు: ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి, బి. వెంకట్రామయ్య, వి. మన్‌మోహన్ రెడ్డి.
ప్రచురణకర్త, ముద్రణ: శ్రీఅరవింద సొసైటీ, పాండిచేరి - 605002 వారి తరఫున శ్రీ ప్రదీప్ నారంగుచే శ్రీఅరవిందాశ్రమ ప్రెస్సు, పాండిచేరిలో ముద్రించబడినది.